TIMES OF VARTHA (26-06-24)G_times of varha main (13-2).qxd 6/26/2024 6:08 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | బుధవారం, 26 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 343 | పేజీలు 08 | వెల : 6/-


# ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ..



**న్యూఢిల్లీ :** అధికార ఎన్‌డిఎ కూటమిపై పార్లమెంట్‌లో ప్రత్యక్ష పోరుకు కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఓకే చెప్పారు. లోక్‌సభలో విపక్ష నేతగా పగ్గాలు చేపట్టాలని కాంగ్రెస్ అత్యున్నత నిర్ణయాక మండలి సిడబ్ల్యూసి చేసిన తీర్మానం, ఇండియా కూటమి ప్రతిపాదనకు ఆయన సమ్మతించారు. లోక్‌సభలో ఇండియా కూటమి నాయకుడిగా పగ్గాలు స్వీకరించేందుకు ఒప్పుకున్నారు. మంగళవారం నాడు రాత్రి ఎఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే నివాసంలో ఇండియా కూటమి నేతల సమావేశం జరిగింది. అనంతరం లోక్‌సభలో విపక్ష నేతగా రాహుల్ వ్యవహరిస్తారని కాంగ్రెస్ పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు లోక్‌సభ ప్రొటెమ్ స్పీకర్ భర్తృహరి మహతాబ్‌కు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ లేఖ పంపారని సీనియర్ నాయకుడు కెసి వేణుగోపాల్ మీడియాకు వెల్లడించారు. రాహుల్ గాంధీ ఐదు సార్లు లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో రాయ్‌బరేలీ, వయనాడ్‌ల నుంచి విజయం సాధించిన రాహుల్ వయనాడ్‌ను వదులుకుని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభలో ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయించుకున్నారు. ఇదిలావుండగా 20 సంవత్సరాల తర్వాత లోక్‌సభలో విపక్ష నేత పదవి గాంధీ కుటుంబం చేపడుతోంది.

# నేడు లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక



### ఎప్పుడూ ఆ పదవి ఏకగ్రీవమే..

### 50 ఏండ్లలో తొలిసారి పోటీ

### పార్లమెంట్ చరిత్రలో మూడోసారి

**న్యూఢిల్లీ :** లోక్‌సభ స్పీకర్ పదవికి నేడు ఎన్నిక జరగనుంది. ఎన్డీఏ అభ్యర్థిగా ఓం బిర్లా ఏకగ్రీవం అవుతారని భావించిన బీజేపీ, దాని భాగస్వామ్య పార్టీలకు ప్రతిపక్ష ఇండియా ఫోరం ఊహించని షాక్ ఇచ్చింది. కేరళ నుంచి ఎనిమిది సార్లు ఎంపీగా గెలిచిన కొడికున్నిల్ సురేష్‌ను ఇండియా ఫోరం స్పీకర్ అభ్యర్థిగా బరిలోకి దింపింది. మంగళవారం ఎన్డీఏ అభ్యర్థి ఓం బిర్లాతో పాటు, ప్రతిపక్ష ఇండియా ఫోరం అభ్యర్థిగా కె.సురేష్ మంగళవారం తన నామినేషన్ దాఖలు చేశారు. కాగా 50 ఏండ్ల తర్వాత మళ్లీ లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరగనుంది. ఎప్పటిలాగే స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవం చేసేందుకు ఎన్డీఏ ప్రయత్నించింది. మంగళవారం ఉదయం స్పీకర్ ఎన్నికకు సహరించాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ప్రతిపక్ష ఇండియా ఫోరం నేతలను కోరారు. అయితే, స్పీకర్ ఎన్నికకు ప్రతిపక్ష ఇండియా ఫోరం ఓ మెలిక పెట్టింది. డిప్యూటీ స్పీకర్ ప్రతిపక్షాలకు ఇస్తే, స్పీకర్ ఏకగ్రీవ ఎన్నికకు సహకరిస్తామని రాహుల్ గాంధీ తెలిపారు. దీంతో డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చేందుకు సిద్ధపడలేదు. అందువల్ల ఇండియా ఫోరం సభ్యులతో రాజ్‌నాథ్ సింగ్ జరిపిన చర్చల్లో ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో ప్రతిపక్ష ఇండియా ఫోరం కూడా స్పీకర్ పదవికి పోటీకి దిగింది. అయితే 2019-24 మధ్య లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ లేకుండానే మోడీ సర్కార్ లోక్‌సభను నిర్వహించింది.

### ఇది మూడోసారి..

స్వతంత్ర భారతదేశంలో 1952లో తొలిసారి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. అప్పుడు లోక్‌సభ, రాజ్యసభ ఏర్పాటు అయ్యాయి. అదే ఏడాది తొలిసారి స్పీకర్ పదవికి ఎన్నిక జరిగింది. అందులో శంకర్ శాంతారామ్ (55 ఓట్లు)పై మౌలాంకర్ (394 ఓట్లు) విజయం సాధించారు. 1976లో జగన్నాథ్ రావుపై బలిరామ్ భగత్ 344 ఓట్లతో గెలుపొందారు. ఆ తర్వాత ఎప్పుడూ లోక్‌సభ స్పీకర్ పదవి ఏకగ్రీవమే అయింది.

మిగతా 8లో..

## ప్రభుత్వ ఆసుపత్రిలో లోపించిన సమయపాలన



హాజరు పట్టిలో ఫుల్.. విధులలో నిల్..

మధ్యాహ్నమే ఆసుపత్రికి తాళాలు వేసిన వైద్య సిబ్బంది

7లో..

## మంత్రి కోమటిరెడ్డి ఆశీస్సులు 'బీర్ల' కేనా?

మంత్రి పదవి రేసులో నల్గొండ జిల్లా నుండి ముగ్గురు ఎమ్మెల్యేలు

విప్లవాల గడ్డ బిసి బిడ్డకు రాజకీయ గురువు కోమటిరెడ్డి ఆశీస్సులతో మంత్రి పదవి?

మంత్రి పదవి ఇవ్వాలంటూ ఊరూర గోల్కొండ సంఘాల తీర్మానాలు


శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అభిమానుల పోర్ల దండాలు, పూజలు

8లో..

# తొందర పడొద్దు

- నెల కూడా పట్టదు.. ధైర్యంగా ఉండండి
- ఏ ఇబ్బంది కలిగినా.. నేరుగా నా వద్దకు రండి
- మీకు ఎటువంటి నష్టం జరగనివ్వను
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలతో అధినేత కేసీఆర్
- పార్టీ ఎమ్మెల్యేలు, నేతలతో ఫాంహౌస్‌లో భేటీ

### నా దగ్గర ప్లాన్ ఉంది.. కొన్ని రోజుల్లో కీలక పరిణామాలు



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొందరు కాంగ్రెసలో చేరడం, మరికొందరు అదేబాటలో ఉన్నట్లు ప్రచారం జరుగుతుండడంతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగారు. ఫిరాయింపులకు కళ్లెం వేసేందుకుగాను ఎమ్మెల్యేలను బుజ్జగించే పనిలో పడ్డారు. ఈ మేరకు మంగళవారం పలువురు ఎమ్మెల్యేలను సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని తన ఫాంహౌసకు పిలిపించుకొని చర్చలు జరిపారు. మాజీ మంత్రులు టి.హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డితోపాటు జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు కేపీ వివేకానందగౌడ్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, అరికపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాషరెడ్డి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న, నాయకులు క్యామ మల్లేశ్, రావుల శ్రీధర్‌రెడ్డి ఈ భేటీలో పాల్గొన్నారు. తొలుత తాజా రాజకీయ పరిస్థితు లు, పార్టీ అంతర్గత విషయాలపై అందరు ఎమ్మెల్యేలతో చర్చించిన కేసీఆర్.. ఆ తర్వాత ఒక్కొక్కరితో ప్రత్యేకంగా భేటీ అయినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నా దగ్గర ఒక ప్రణాళిక ఉంది. తొందరలోనే అనుకూల పరిస్థితులు వస్తాయి. అదీ నెలలోపే. ఎవరూ అధైర్యపడొద్దు.. కొన్ని తప్పుల వల్ల మనం ఓడిపోయాం. ఇప్పుడు దాని గురించి బాధపడితే ప్రయోజనం లేదు. మీరు నన్ను నమ్ముకున్నారు.. నేనూ మిమ్మల్ని నమ్మాను. ఇలాంటి సమయంలో పార్టీ మారే ఆలోచన చేయొద్దు. కొన్ని రోజుల్లో కీలక పరిణామాలు జరగనున్నాయి. తొందర పడకండి.. వేచి చూస్తే మనందరికీ మంచిది" అని ఎమ్మెల్యేలతో కేసీఆర్ అన్నారు. ప్రస్తుత పరిస్థితులు మారడానికి నెల సమయం కూడా పట్టదన్నారు. "పదేళ్లు నన్ను నమ్ముకొని ఉన్నారు. మీకు నష్టం కలగకుండా చూసుకుంటా. మంచో చెడో ఓడిపోయాం.. మిమ్మల్ని నాశనం చేయను. ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా నేరుగా నా దగ్గరకు రండి.. ఫోన్ చేయండి. వాళ్లూ వీళ్లూ ఎవరూ ఉండాల్సిన పనిలేదు. నేరుగా వచ్చి నన్ను కలవండి" అని కేసీఆర్ అన్నట్లు తెలిసింది.

### మనం కఠినంగా వ్యవహరించలేదు..

తాము అధికారంలో ఉన్నప్పుడు కఠినంగా ఉండలేదని, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కొందరు నేతలు వచ్చి పనులు అడిగితే చేశామని కేసీఆర్ తెలిపారు. వారు కూడా తమ పట్ల మంచి భావంతోనే ఉన్నారని, అయితే వారి పార్టీ వేరు.. తమ పార్టీ వేరు అంతే అని వ్యాఖ్యానించారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి సహా ఒకరిద్దరు పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని, కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినంత మాత్రాన బీఆర్‌ఎసకు వచ్చే నష్టమేమీ లేదని అన్నారు. "ఇలాంటి పరిణామాలు ఆనాటి వైఎస్ హయాంలోనే జరిగాయి. అయినా మనం భయపడలేదు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్‌రెడ్డి విఫలమయ్యారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయి. సమీప భవిష్యత్తులో మనకు మంచి రోజులు వస్తాయి" అని కేసీఆర్ చెప్పారు.

## రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ

### పదేండ్ల నుంచి నిలిపేసిన పథకాలపై ఆరా

### జీడీపీ అధికంగా వచ్చే రంగాలపై దృష్టి సారించాలి

### వార్షిక బడ్జెట్ ప్రతిపాదనల సమీక్షలో డీప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ జరుపనున్నట్టు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి తుమ్మలతో కలిసి వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్ష నిర్వహించారు. రైతు భరోసాకు సంబంధించి రైతుల అభిప్రాయమెలా ఉంది? ఏ విధంగా ముందుకు పోతే మంచిదనే విషయాలను వారి ద్వారానే తెలుసుకోవాలనే ఆలోచనతో రాష్ట్రవ్యాప్తంగా అభిప్రాయాలు తీసుకోనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయనున్నట్టు పేర్కొన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా

మిగతా 8లో..

## హస్తినలో సీఎం బిజీబిజీ

### కేంద్రఆరోగ్యశాఖమంత్రి నడ్డాతో రేవంత్ భేటీ

### ఎన్‌హెచ్‌ఎం కింద రూ.324 కోట్ల విడుదలకు వినతి

### 4 గంటల పాటు పార్లమెంట్‌లోనే ముఖ్యమంత్రి

### అగ్రనేతలతో కలిసి ప్రమాణస్వీకారాన్ని వీక్షించిన సీఎం

### నామినేటెడ్ పోస్టులు, మంత్రివర్గ విస్తరణ, చేరికలపై అగ్రనేతలతో చర్చ



**న్యూఢిల్లీ :** ఢిల్లీ పర్యటనలో ఉన్నరాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి రెండో రోజు బిజీబిజీగా గడిపారు. తొలిరోజు రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలిశారు. రెండో రోజు కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధుల్ని వెంటనే విడుదల చేయాలని రాష్ట్రంలో

మిగతా 8లో..

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

### ప్రైవేట్ జూనియర్ కాలేజీలలో ఫీజుల దోపిడీని అరికట్టడానికి

### ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

### పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని, ఫీజుల దోపిడీని అరికట్టడానికి ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో పి.డి.ఎస్. యూ ఆధ్వర్యంలో డి ఐ ఈ ఓ కార్యాలయం ముందు నిరసన తెలిపి అనంతరం జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయని, తరగతులు సరిగ్గా జరగడంలేదని. త్రాగునీరు, టాయిలెట్ల సమస్య పరిష్కరించాలని, లెక్చరర్ల కొరత లేకుండా చూడాలని, ఉత్తీర్ణత పెంపొందించే విధంగా ఇప్పటి నుంచి చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఫీజుల దోపిడీ విపరీతంగా పెరిగిందని. జేఈఈ, మెయిన్స్, నీట్, పేరుతో రెండు లక్షల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని, దోపిడీ నిజామాబాద్ జిల్లాలో విపరీతంగా జరుగుతుందని ఆరోపించారు. అంతేకాకుండా వివిధ రకరకాల పేర్లతో అదనపు ఫీజులు వసూలు చేస్తున్నారని, ఈ ఫీజులను అరికట్టడానికి ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్. యూ నాయకులు మనోజు, నిఖిల్, రవీందర్, హనుమాన్లు, దుర్గ ప్రసాద్, తేజ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టు పిల్లలకు 50% రాయితీ కల్పించాలి

### విద్యాశాఖ ఏవో ను కలిసిన టీయూడబ్ల్యూజేఐజేయు నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ



జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టియూడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా విద్యాశాఖాధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విషయంలో మరోసారి జిల్లా విద్యాశాఖ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ను కలిసి విన్నవించారు. అనంతరం డీఈఓను కలువగా రెండు రోజుల్లో ఫీజు రాయితీకి సంబందించిన సర్క్యులర్ ఇస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజె (ఐజెయు) జాతీయ కౌన్సిల్ సభ్యులు చింతల గంగాదాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం. ఎ. మాజిద్,జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఎడ్ల సంజీవ్, అర్వింద్ బాలాజీ, కోశాధికారి సిరిగాద ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంజీవ్ రెడ్డి, ఈసీ మెంబర్లు జెట్టి గోవింద్ రాజు, అజీం పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కారించాలి

### అనుమతులు లేని ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాల పేర్లు బహిర్గతం చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేటు కార్పోరేట్ పాఠశాల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నియమించకుండా విద్యార్థుల సంఖ్య ఎలా పెరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలోని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలకు అనుమతులు లేకుండా, సౌకర్యాలు లేకుండా, క్వాలిఫికేషన్ లేని టీచర్ల విద్యాబోధన చెప్తున్నా జిల్లా అధికారులు నిమ్మకునీరెత్తి నట్లు ఉండడం సిగ్గుచేటన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో పుస్తకాలు అమ్ముతున్న, ఇష్టం వచ్చిన రీతులుగా ఫీజులు వసూలు చేస్తున్నా, జిల్లా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులను డిస్ప్లే చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. అనుమతులు లేని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల పేర్లను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఇకనైనా జిల్లా అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న ప్రతీ సమస్యను పరిష్కరించి ప్రైవేటు కార్పోరేట్ దోపిడి నియంత్రణకి ముందున్డాల్సిందిగా కోరారు. జిల్లాలో కిడ్స్ పాఠశాలలు, ప్లే పాఠశాలలు విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి ఉద్రమాలు ఉధృతం అవుతాయని, జరిగే పరిణామాలకు జిల్లా విద్యాధికారులు, ప్రభుత్వం బాధ్యత వహించాల్సిందిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే అషూర్, జిల్లా సహాయ కార్యదర్శి బి. చందు, జిల్లా కోశాధికారి నిఖిల్, జిల్లా నాయకులు మహిపాల్, మమత, జంపన్న తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో సూర్యగ్రహణం సందడి

**న్యూయార్క్ :** ఉత్తర అమెరికాలో సోమవారం (ఏప్రిల్ 8) నాడు కనిపించే సంపూర్ణ సూర్యగ్రహణాన్ని సందర్శించడానికి అక్కడి జనం విశేషమైన ఆసక్తి చూపిస్తున్నారు. మెక్సికోలోని పసిఫిక్ తీరంలో ఈ సూర్యగ్రహణం కనపించనున్నది. ఇది కెనడా నుండి నిష్క్రమించే ముందు టెక్సాస్‌తోపాటు 14 ఇతర అమెరికా రాష్ట్రాలను దాటనుంది. 2017లో సంభవించిన సంపూర్ణ సూర్యగ్రహణం కంటే ఇదిదాదాపు రెండు రెట్లు ఎక్కువ కాలం ఉంటుందని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అమెరికా లోని పలు మార్కెట్లతోపాటు టూరిజం విభాగం గ్రహణ వీక్షకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. సౌత్‌వెస్ట్, డెల్టా వంటి విమాన సంస్థలు ఈ గ్రహణాన్ని వీక్షించడానికి విమాన మార్గాలను ప్రకటించాయి. అలాగే పలు మార్కెట్లలో పెద్ద సంఖ్యలో ప్రత్యేక ఎక్లిప్స్ సేఫ్టీ గ్లాసెస్ అమ్మకానికి అందుబాటులో ఉంచారు. వివిధ రంగుల టీషర్టులు, ఖగోళ సావనీర్లు విక్రయిస్తున్నారు. 2017లో అమెరికాలో సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడినప్పుడు అనేక కంపెనీలు దానిని ఆదాయ మార్గంగా మార్చుకున్నాయి.

## పార్లమెంట్ ఎన్నికలలో బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు

### పొన్నం వెంకటేశ్వరరావు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలలో బిజెపికి దేశ ప్రజలు చెంప చెల్లుమనే విధంగా తగిన గుణపాఠం చెప్పారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రెండవ రోజు రాజకీయ శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలలో ఈసారి 400 స్థానాలు కేవలం బిజెపికి దక్కుతాయని దేశ వ్యాప్తంగా బిజెపి నాయకులు విర్రవీగారని కానీ ప్రజల మాత్రం కర్రు కాల్చి వాత పెట్టినట్లుగా గత పార్లమెంట్ స్థానాలు కూడా ఇవ్వలేదన్నారు. ఇండియా కూటమి గణనీయమైన స్థానాలను సాధించిందన్నారు. బిజెపి ఇతర పార్టీలపై ఆధార పడి అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ ఎన్నికలలో ఇండియా కూటమి ఐక్యత బలంగా ఉండటం తో స్థానాలు కూడా పెరిగాయి అన్నారు. ఆర్ఎస్ఎస్ ఏది చెబితే అది ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాటిస్తారన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడంలేదన్నారు. ఇండియా కూటమిలో ప్రాంతీయ



పార్టీల బలంగా ఉండటమే ఇందుకు కారణం అన్నారు. అయోధ్య రాముడు పేరుతో మూడవసారి అత్యధిక మెజార్టీతో అధికారంలోకి వస్తామని బిజెపి నాయకుల కలల కన్నారని ఆ కలలు కలలగానే మిగిలిపోయాయి అని ఎద్దేవా చేశారు. మత ప్రాతిపదిక ఆధారంగా రాజకీయాలు చేయాలని బిజెపి కుట్ర పన్నుతుందని విమర్శించారు. ఆ కుట్రను అయోధ్య ఉన్న ఫైజాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు కూడా తిప్పి కొట్టారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం క్షేత్రస్థాయిలో నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా సిపిఎం నాయకులను, కార్యకర్తలను తయారు చేసేందుకే ప్రతి సంవత్సరం రాజకీయ శిక్షణ తరగతుల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులలో సిపిఎం అనుసరించే రాజకీయ విధానాలను కార్యకర్తలకు వివరించడం జరుగుతుందన్నారు. కార్యకర్తలకు రాజకీయ సిద్ధాంతం పట్ల అవగాహన కల్పించడం ఈ శిక్షణా తరగతుల ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ విధానాలు దేశ ప్రజలకు ఉపయోగపడే విధంగా లేవన్నారు. చట్టసభలలో కమ్యూనిస్టుల బలం తగ్గటం వలన బూర్జువా పార్టీలు పెట్టుబడి దారి, మతోన్మాద విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాలు చేయటమే పరిష్కార మార్గం అన్నారు. కార్యకర్తలు సిపిఎం రాజకీయ సిద్ధాంతం అవగాహన పెంచుకోవాలని, అప్పుడే రాజకీయ గందరగోళానికి గురికారన్నారు. ఈ శిక్షణ తరగతులలో సిపిఎం మండల కార్యదర్శి మడిపల్లి గోపాల రావు, నాయకులు వత్సవాయి జానకిరాములు, తోటకూరి వెంకట నరసయ్య, మద్దిన్ని బసవయ్య, నన్నక కృష్ణమూర్తి, పులి యజ్ఞ నారాయణ ,ఆలస్యం రవి కాటబత్తిన వీరబాబు, రాచబంటి రాము వాక సీతారాం రెడ్డి ,దేశబైన ఉపేందర్, లింగం కోటేశ్వరరావు, మడిపల్లి కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లితో కాకా కుటుంబానికి విడదీయరాని బంధం

### కాంగ్రెస్ నేత బండి సదానందం యాదవ్

### పెద్దపల్లి ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం వంశీకృష్ణ


### అంబరాన్ని అంటేలా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి దివంగత నేత కాకా వెంకట స్వామి కుటుంబానికి విడదీయరాన్ని బంధం ఉందని కాంగ్రెస్ నేత, అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలుపొంది, నేడు పార్లమెంటులో ప్రమాణస్వీకారం చేయు సందర్భంగా పట్టణంలో బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంబరాన్ని అంటేలా సంబరాలు నిర్వహించారు. ముందుగా పట్టణంలోని మారుతి నగర్ అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డప్పు చప్పులతో, నృత్యాలతో, పిల్లలు, మహిళల కేరింతలతో భారీ ర్యాలీగా పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతానికి చేరుకొని, టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి పెట్టి, సంబరాలు నిర్వహించి, అనంతరం పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీగా కాకా వెంకటస్వామి మనవడు చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకట్ స్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ 1,30,000 పై చిలుకు మెజార్టీతో గెలుపొంది, నేడు పార్లమెంటులో ప్రమాణస్వీకారం చేస్తున్నారని, ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు జరిగిందని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ప్రజలు అభివృద్ధి ఎంపీగా గడ్డం వంశీకృష్ణకు పట్టం కట్టారన్నారు. గతంలో సింగరేణి సంస్థ నష్టాలలోకి వెళ్లి మూతపడే సందర్భంలో 450 కోట్లు నిధులు తీసుకువచ్చి సింగరేణి సంస్థను, సంస్థ ఉద్యోగులను కాపాడిన ఘనత కాకా వెంకటస్వామి కి దక్కుతుందని గుర్తు చేశారు. అదేవిధంగా నీడలేని నిరుపేదల నిలువ నీడ కోసం, వారికోసం పోరాడి, గుడిసెలు వేయించి, గుడిసెల వెంకటస్వామి గా కాకా వెంకట స్వామి పేరు వుందారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు జరిగిన తొలి, మలి దశ ఉద్యమాలలో ఆయన ముందుండి పోరాటం చేశారన్నారు. ఆయన వారసుడిగా చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సైతం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో గల్లి నుంచి ఢిల్లీ వరకు జరిగిన పోరాటాలలో క్రియాశీలక పాత్ర పోషించి, రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అధికారంలో ఉన్నా లేకున్నా పేద ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశ్యంతో విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఎంతోమంది నిరుపేదలను సాయం చేశారని వివరించారు. వారి వారసుడిగా రాజకీయాలకు వచ్చిన గడ్డం వంశీకృష్ణ విదేశాలలో ఉన్నత చదువులు చదువుకొని, పారిశ్రామికవేత్తగా, సమాజంలో మంచి స్థానంలో స్థిరపడినప్పటికీ తన తాత కాకా వెంకటస్వామి ఆశయాలను కొనసాగించాలని సంకల్పంతో, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లోని ప్రజలందరూ తన కుటుంబంగా భావించి, రాజకీయాలకు వచ్చారని తెలిపారు. ప్రజలు సైతం ఆయనను ఆశీర్వదించి, ఎంపీగా విజయం కట్టబెట్టగా, అతి చిన్న వయస్సులోనే గడ్డం వంశీకృష్ణ ఎంపీగా పార్లమెంట్ లో అడుగు పెట్టారని తెలిపారు. ఎంపీ గడ్డ వంశీకృష్ణ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించి, పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరికీ సేవ చేసే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయక్ పోడు సేవా సమితి రాష్ట్ర కార్యదర్శి పెద్ది రాజన్న, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు సలేంద్ర శ్రీనివాస్, ఎస్ రవికుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అలుగుల నాగరాజు, భారత్ బచావో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇబ్రహీం, నేతకాని సంఘం నాయకులు ఎస్ రవికుమార్, యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నరేష్ యాదవ్, మేడారం గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యురాలు గోపతి శారద, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు పెన్షన్, సురక్ష మొదలైన సమస్యలను పరిష్కరించాలని బిఎంఎస్ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. ఢిల్లీలో మంగళవారం బిఎంఎస్ నేత లక్ష్మారెడ్డి నేతృత్వంలో భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) ప్రతినిధి బృందం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్మికుల పెన్షన్ ఫండ్ లో ఎంప్లాయిస్ కి 15 వేల వేతనం మీద 1.16 శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న విధంగా, నిధులు జమ చేయాలని, ఈ విషయమే ఆర్థిక మంత్రితో మాట్లాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబికేఎంఎస్ అధ్యక్షులు టికేశ్వర సింగ్, ప్రధాన కార్యదర్శి సుధీర్ ఘుర్దే, సంఘటన కార్యదర్శి అశోక్ మిశ్రా, కార్యవర్గ సభ్యులు కుమారి సుస్మిత పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మొట్ట మొదటిసారిగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా లోక్ సభలో అడుగుపెట్టిన యువనేత, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రమాణ స్వీకారం సందర్భంగా పట్టణ మార్కెట్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సహ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మిఠాయిలు పంచి పెడుతూ,టపాకాయలు కాలుస్తూ,సంబరాలు నిర్వహించకుండా ఎంపీ గడ్డం వంశీకృష్ణ పై తమ అభిమానాన్ని ఆకాశమే హద్దులుగా చూపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంపెల్లి సమ్మయ్య, మంద తిరుమల్ రెడ్డి, పైడిమల్ల నర్సింగ్,సట్ల సంతోష్ గౌడ్,పాషా, రాము,రాయబారపు కిరణ్, ఏడుకోళ్ల పవన్ కుమార్,వేముల శ్రీనివాస్,ఎర్ర రాజు, ఇసాక్,జావిద్ ఖాన్,లక్ష్మణ్,రంజిత్ గౌడ్, ఆడెపు వేణు, గాదె రాజు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## వర్షాకాలం.. వ్యాధుల కాలం..



### వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు.మంగళవారం మెదక్ జిల్లా రేగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు ముందుగా సిబ్బంది హాజరు పట్టిక,ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు తదితర విషయాలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్యం అందించే విధంగా దృష్టి సారించాలని వ్యాధులు కాలాన్ని దృష్టిలో పెట్టుకునివాటికి అవసరమైన మందులుఅందుబాటులో ఉంచుకోవాలని,మలేరియా, డెంగ్యూ వ్యాధుల నుండి ప్రజలను రక్షించడానికి పరిసరాల పరిశుభ్రత వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు,సిబ్బంది అందుబాటులో ఉండాలని,ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరగాలని, ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.మెదక్ జిల్లా ఆసుపత్రుల పనితీరును మెరుగుపరిచి ప్రజల విశ్వాసాన్ని చూడగొనాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
26-06-2024



# కలెక్టరేట్ వద్ద ధర్నాలను నిషేధించటం ప్రజల మనోభావాలను దెబ్బతీయటమే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




కలెక్టరేట్ వద్ద ధర్నాలు ధర్నాలు నిషేధించడం ప్రజల మనో భావాలను దెబ్బ తీయడమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాలను, నిరసన కార్య క్రమాలను నిషేధించి పాత ఎం.డి.ఓ ఆఫీసు స్థలంలో ధర్నా చౌక్ కొరకు స్థలాన్ని కేటా యించినట్లు, అక్కడే ప్రజలు తమ నిరసన కార్య క్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాను సారం నిర్ణయించటం జరిగిందని జిల్లా పోలీసులు వామపక్ష పార్టీలకు, ప్రజా సంఘాలకు నోటీసులను అందజేసి ఈ నిర్ణయాన్ని అతిక్ర మించిన నాయకుల పైన, ప్రజల పైన, కార్మికుల పైన కేసులను నమోదు చేయాలసి వస్తుందని హెచ్చరికలు జారీ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయటమే అవుతుందని వారన్నారు. అందువల్ల రాష్ట్రంలో ఎక్కడా లేని నిబంధనలను నిజామాబాద్ జిల్లాలో అమలు చేయటం సరైనది కాదని వాటిని ఎత్తివేయాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ ఏవోకు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ ప్రజాస్వా మ్యంలో తమ నిరసన వ్యక్తం చేయడం ప్రజల హక్కు అని, రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని నిబంధనలు మన దగ్గర విధించటం సరైనది కాదని, దానికి తోడు ధర్నా చౌక్ కొరకు కేటాయించిన స్థలంలో ముందు భాగంలో గోడలు ఉండటంతో పాటు ఎటువంటి కనీస సౌకర్యాలు లేకపోవడం ఆశతో వచ్చిన కార్మికులు, ప్రజలు ధర్నా నిర్వహించి వెను తిరగడం వలన నిరాశ చెందుతారని, ఫలితంగా ప్రభుత్వాలపైన అసంతృప్తి పెరుగుతుందని ఆయన అన్నారు. వచ్చిన కార్మికులకు సమస్య వినటానికి అధికారులు లేకపోవడం అసంతృప్తి పెరగటానికి కారణమవుతుందని అన్నారు. అందువల్ల అక్కడ మౌలిక సదు పాయాలు కల్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ గాని, అదనపు కలెక్టర్ గానీ ధర్నా చౌక్ వద్దకు వచ్చి వినతిపత్రం తీసుకునేటట్టు అయితే ప్రజాభిప్రాయాన్ని గౌరవించిన వారు అవుతారని వారు తెలిపారు. అందువల్ల ఇప్పటికైనా ప్రజా సమస్యల పైన ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేసి వినతి పత్రం అందజేయటానికి జిల్లా కలెక్టరేట్ వద్దనే అవకాశం కల్పించాలని వారు కోరారు.

# తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చేనేత పరిశ్రమ

## పద్మశాలి యువజన నాయకులు సింగం కృష్ణ



టైం షాప్ వార్త - సంస్థాన్ నారాయణపురం

ఆర్థిక ఇబ్బందులలో చేనేత నేత కార్మికులులి ప్రభుత్వం సత్వరమే చేనేత సంక్షేమ పథకాలను అమలు పరచాలి రైతుల మాదిరిగానే చేనేత కార్మికులు తీసుకున్న బ్యాంకు రుణాలను మాఫీ చేయాలి సంస్థాన్ నారాయణపురం జూన్25:సంస్థాన్ నారాయణపురం సంక్షోభంలో చేనేత పరిశ్రమ,తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేనేత కార్మికులు, ప్రభుత్వం వెంటనే చేనేత కార్మికుల సంక్షేమ పథకాలను అమలుపరచాలి అని పద్మశాలి యువజన నాయకులు సింగం కృష్ణ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.రైతుల మాదిరిగానే చేనేత కార్మికులు తీసుకున్న వ్యక్తిగత ముద్ర రుణాలను,మాఫీ చేయవలసిందిగా.అదేవిధంగా చేనేత బీమాను,నూలు సబ్సిడీ క్రింద ఒక చేనేత మగ్గం కలిగిన కార్మికునికి 3మూడు వేల రూపాయలు నేరుగా బ్యాంకులో జమ,చేనేతకు చేయూత త్రిఫ్ట ఫండ్ స్కీం, ఈ యొక్క పథకాలను యధావిధిగా కొనసాగే విధంగా ప్రతిపాదించిన మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ,తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం ఆమోదం తెలిపి త్వరలో అమలు చేయాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# అడ్వొకేట్స్ క్లర్క్ లకు ఆర్థిక చేదోడు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అడ్వొకేట్స్ క్లర్క్స్ కు పోస్టల్ భీమా సౌకర్యం కల్పించడం, క్లర్క్ లకు ఆర్థిక చేదోడుగా నిలుస్తుందని క్లర్క్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాధకిషన్, ప్రధాన కార్యదర్శి ద్రుపద్ అన్నారు. సీనియర్ న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి అడ్వొకేట్స్ క్కర్క్స్ అందరికి తన స్వంత డబ్బులు చెల్లించి పోస్టల్ భీమా కల్పించడం ఆర్థిక ధీమాను కలిగించిందని వారు తెలిపారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతు న్యాయవాదుల వృత్తి వ్యవహారాలలో చేదోడు వాదోడుగా నిలుస్తున్న అడ్వొకేట్స్ క్లర్క్స్ కు ఉచిత పోస్టల్ భీమాను కల్పించిన మంథని రాజేందర్ రెడ్డి మంచి మనసును చాటుకున్నారని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్, క్లర్క్స్ అధ్యక్షుడు రాధకిషన్ ల సమక్షంలో సీనియర్ న్యాయవాది మంథని రాజేందర్ రెడ్డి పోస్టల్ భీమాకు కావలసిన డబ్బులను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు రాజు, న్యాయవాదులు మానిక్ రాజు, కార్యదర్శి దొన్పల్ సురేశ్, క్లర్క్స్ అసోసియేషన్ సభ్యులు రమేష్, నగేష్, రాము, శివరాజ్, గంగాధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మెరిట్ స్కాలర్ షిప్ చెక్కులు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో మంగళవారం ఉన్నత చదువులు చదువుతున్న కార్మికుల పిల్లల తల్లిదండ్రులకు ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ మెరిట్ స్కాలర్ షిప్ చెక్కులను అందజేశారు. ఏరియాలోని కేకే 5 గనిలో కార్యాలయ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న సముద్రాల బుచ్చయ్య కుమారుడు సముద్రాల సాకేత్ హైదరాబాద్ ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ 5వ సంవత్సరం చదువుతుండగా అతనికి 10 వేల రూపాయల మెరిట్ స్కాలర్ షిప్ చెక్కును అందజేశారు. అదేవిధంగా ఆర్కెపి ఓసిపి లో ఈపీ ఆపరేటర్ గా పని చేస్తున్న దుంపేటి శంకర్ కుమార్తె దుంపటి అనిలా ఎంబిబిఎస్ 5వ సంవత్సరం చదువుతుండగా ఆమెకు సైతం 10వేల రూపాయల మెరిట్ స్కాలర్ షిప్ చెక్కును అందజేశారు. అనంతరం ఏరియా జిఎం ఏ మనోహర్ మాట్లాడుతూ, ఉన్నత చదువులు చదువుతున్న ఉద్యోగుల పిల్లలు ప్రోత్సహించేందుకు సింగరేణి సంస్థ మెరిట్ స్కాలర్ షిప్ ను అందజేస్తుందని తెలిపారు. ఈసందర్భంగా తమ పిల్లలను ఉన్నత చదువుల దిశగా ప్రోత్సహించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, సిఎంఓఏఐ ఏరియా కార్యదర్శి పైడీశ్వర్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగం, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పైలట్ ప్రాజెక్టుగా మధిర నియోజకవర్గాన్ని ఎంపిక చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భట్టికి ప్రత్యేక కృతజ్ఞతలు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ప్రతీ నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఒకే చోట ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, మైనారిటీ గురుకులాలు ఏర్పాటు చేయడం అనేది గొప్ప నిర్ణయం అని, దీని వల్ల అన్ని వర్గాల్లో ఉన్న ప్రతి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యని మరియు వసతిగృహం అందిస్తారు అని తద్వారా పోటీతత్వం పెరుగుతుంది అని, కుల మత వివక్ష తొలగిపోతుంది అని తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ గా తెలంగాణ రాష్ట్రంలో కొడంగల్, మధిర నియోజవర్గాల్లో చింతకాని మన మండలం ఏర్పాటు చేసినందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు.

# సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులను నివారించుటకు పెళ్లికి ముందు ప్రతి ఒక్కరూ హెచ్బిఏ 2 రక్త పరీక్షలు చేసుకోవడంతో వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని తెలిపారు. ఇద్దరు వ్యాధి వాహకులు పెళ్లి చేసుకోకూడదని, ఒకరు క్యారియర్, ఒకరు నార్మల్ వాళ్లు పెళ్లి చేసుకుంటే వారికి నార్మల్ పిల్లలు పుడుతారని, ఇద్దరు క్యారియర్లు పెళ్లి చేసుకుంటే వారికి 50 శాతం మంచి పిల్లలు,25 శాతం వ్యాధి వాహకులు, 25 శాతం వ్యాధిగ్రస్తులు జన్మిస్తారని వివరించారు. వ్యాధిగ్రస్తులకు ప్రతి 15 రోజులకు ఒకసారి జీవితాంతం రక్తం ఎక్కించాలని, మెడికల్ నిబంధనలు పాటించాలని, ఖరీదైన ఐరన్సులేషన్ మందులు వాడాలని తెలిపారు. దేశంలో ప్రతి ఏటా 10 నుండి 12 వేల మంది వ్యాధిగ్రస్తులు జన్మిస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా 200 నుండి 300 మంది జన్మిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బోన్ మారో మార్పిడితో ఈ వ్యాధిని పూర్తిగా న్యాయం చేయవచ్చునని తెలిపారు. ప్రభుత్వం నర్సరీ నుండి పిజి వరకు విద్యార్థిని విద్యార్థులకు సికిల్ సెల్ పరీక్షలు నిర్వహించి, ఐడీ కార్డు సైతం ఇస్తున్నారన్నారు. జిల్లాలో ప్రసూతి మరణాలు అధికంగా సికిల్ సెల్ వ్యాధి వల్ల జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో రాష్ట్ర ప్రభుత్వ అందజేసే ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని, వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు వారి కుటుంబ సభ్యులతో హెచ్బిఏ 2 రక్త పరీక్షలు చేసుకోవాలని, జిల్లాలోని స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి వ్యాధిపై అవగాహన సదస్సులు మరింత నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యామ్, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులను ఆదుకోండి

## ఆర్థిక ఇబ్బందుల్లో చేనేత కార్మికులు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

పద్మశాలి యువజన సంఘం యాదాద్రి భువన గిరి జిల్లా ఉపాధ్యక్షులు విడం సాయి కిషోర్ నేతప్రభుత్వం సత్వరమే చేనేత సంక్షేమ పథకాలను అమలు పరచాలి నారాయణపురం సంక్షోభంలో చేనేత పరిశ్రమ,తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేనేత కార్మికులు, ప్రభుత్వం వెంటనే చేనేత కార్మికుల సంక్షేమ పథకాలను అమలు పరచాలని, పద్మశాలి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విడం సాయి కిషోర్ నేత తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. చేనేత వృత్తిని నమ్ముకుని చేనేత పని మీదే ఆధారపడి ఉన్నామన్నారు అదేవిధంగా చేనేత బీమాను,నూలు సబ్సిడీ క్రింద ఒక చేనేత మగ్గం కలిగిన కార్మికునికి 3మూడు వేల రూపాయలు నేరుగా బ్యాంకులో జమ,చేనేతకు చేయూత త్రిఫ్ట ఫండ్ స్కీం,ఈ యొక్క పథకాలను యధావిధిగా కొనసాగే విధంగా ప్రతిపాదించాలని తెలుపుతూ,తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం ఆమోదం తెలిపి త్వరలో అమలు చేయాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి చీకటి రోజు ఇప్పటికీ మర్చిపోము..ఎప్పటికీ క్షమించం

## బిజెపి కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి చందూరి హనుమాన్లు యాదవ్

## జూన్ 25,1975 ప్రజాస్వామ్యానికి చీకటి రోజు..

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిర గాంధీ ఏకపక్ష నిర్ణయం.. ప్రజాస్వామ్యానికి చీకటి రోజుకు నేటితో 50ఏళ్లు స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యంత వివాదాస్పదమైన కాలమది. ప్రజల కనీస హక్కులను కాలరాస్తూ 1975 జూన్ 25న అప్పటి భారత ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించారు 1975 జూన్ 25న నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఏకపక్షంగా వ్యవహరించి దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని విధించారు. ప్రజల కనీస హక్కులను కాలరాస్తూ 21 నెలల పాటు అప్రకటిత నియంతృత్వం రాజ్యమేలి, 1977 మార్చి ఎన్నికలలో ఇందిర ఘోర పరాజయంతో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగింది. అందుకే జూన్ 25ను భారత ప్రజాస్వామ్యానికి చీకటి రోజుగా అభివర్ణించారు. దీని కంటే ముందు దేశంలో రెండు సార్లు అత్యవసర పరిస్థితి విధించారు. తొలిసారి 1962లో చైనాతో యుద్ధం, 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం సమయంలోనూ అత్యవరసర పరిస్థితి ప్రకటించారు.జాతీయ అత్యవసర పరిస్థితిఅంతర్గత అలజడి పేరుతో ఎమర్జెన్సీ విధించిన నాటి ప్రధాని ఇందిరా గాంధీ.. తన రాజకీయ ప్రత్యర్థులను జైలుకు పంపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యంత వివాదస్పదమైన నిర్ణయాల్లో ఈ అత్యవసర పరిస్థితి ఒకటి. ఇందిర సిఫార్సుతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 352 (1)లోని అంతర్గత అత్యవసర పరిస్థితి నిబంధన వినియోగించుకుని నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ 1975 జూన్ 25 అర్ధరాత్రి 11.45 నిమిషాలకు ఎమర్జెన్సీ విధిస్తున్నట్టుప్రకటించారు.అత్యాయిక స్థితి విధించిన వెంటనే ప్రతిపక్ష నేతలను అరెస్ట్ చేయడం, ఎన్నికల వాయిదా, ప్రభుత్వ వ్యతిరేకతను అణచివేయడం, పత్రికలపై నియంత్రించడం లాంటి చర్యలను చేపట్టారు. ఇది 1977 మార్చి 21 వరకు 21 నెలలపాటు కొనసాగింది. ఆదేశాల ద్వారా పరిపాలిస్తూ ఎన్నికలను నిలిపివేసి, పౌరహక్కులు అడ్డుకునే అధికారాన్ని అత్యవసర పరిస్థితి ప్రధాన మంత్రికి అందించింది.అంతకు ముందు 1971 సాధారణ ఎన్నికల్లో గరబీ హఠావో నినాదంతో 352 పార్లమెంటు స్థానాలను ఇందిర సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది. మరోవైపు రాజ్యసభలోనూ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఉంది. తిరుగులేని మెజార్టీతో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యింది. ఇదే సమయంలో ప్రాంతీయ పార్టీలు సైతం వివిధ రాష్ట్రాల్లో బలపడటం... రాజకీయంగా, ఆర్థికంగా అవి స్వతంత్రంగా వ్యవహరించడంతో ఇందిరా గాంధీని కలవరపెట్టాయి.అలాగే మౌలికాంశాలైన ప్రాథమిక హక్కులు లాంటివి ప్రభావితం చేస్తున్నప్పుడు రాజ్యాంగాన్ని పార్లమెంటు సవరించకూడదని ప్రఖ్యాత గోలక్ నాథ్ కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ తీర్పును రద్దుచేస్తూ ఇందిర నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ప్రాథమిక హక్కులను ప్రభావితం చేసేలాంటి రాజ్యాంగ సవరణలు కూడా చేయొచ్చని నిరూపించింది. దీంతో న్యాయవ్యవస్థను ప్రభుత్వ నియంత్రించినట్టయ్యింది.ఇందిరా గాంధీ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ 1973-75 మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రాజకీయ ఆందోళనలు చెలరేగాయి. డిసెంబరు రాష్ట్రపతి పాలన విధించాల్సి వచ్చింది. ఇదే సమయంలో మరింత శక్తిని ఎన్నికైన పరిపాలకుని చేతిలో పెట్టాలంటే రాష్ట్రపతి పాలనే మేలు అంటూ కొంత మంది కాంగ్రెస్ నేతలు సూచించారు. అధిక ధరలు, అవినీతికి వ్యతిరేకంగా లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఈ ఉద్యమానికి మద్దతు ఇచ్చారు. జేపీ ఇచ్చిన సంపూర్ణ క్రాంతి పిలుపునకు స్పందిస్తూ దేశవ్యాప్తంగా ప్రజలు శాంతియుత నిరసనలు కొనసాగించారు. ఎమర్జెన్సీకి ముందు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడి రాయ్‌బరేలీ స్థానం ఇందిర గెలిచారని, ఆ ఎన్నికను రద్దు చేయాలంటూ ఆమె ప్రధాన ప్రత్యర్థి రాజ్ నారాయణ్ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ వేశారు.ఇందిర ఎన్నిక చెల్లదంటూ 1975 జూన్ 12న అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. అయితే ఆమె రాజీనామా చేయకుండా హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టును ఆశ్రయించారు. జూన్ 25న జస్టిస్ కృష్ణ అయ్యర్ అలహాబాద్ హైకోర్టు తీర్పుపై స్టే ఇస్తూ ఇందిర ప్రధాని పదవిలో ఉండొచ్చని, కాకపోతే తుది తీర్పు వెలువడే వరకు ఎంపీగా కొనసాగకూడదని స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో మాట్లాడవచ్చు కానీ ఓటు వేసే అధికారం ఆమెకు ఉండదని పేర్కొన్నారు.



# బొల్లి అనే రుగ్మత అంటువ్యాధి కాదు

## జి జి హెచ్ ఎస్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, డాక్టర్ రామ్మోహన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ వైద్యవిభాగం




ప్రపంచ బొల్లి దినోత్సవం సందర్భంగా డెర్మ టాలజీ విభాగం ఆధ్వర్యంలో జిజిహెచ్ లో అవ గాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, డాక్టర్ రామ్మోహన్ డెర్మటాలజీ విభాగాధిపతి మాట్లాడుతూ బొల్లి అనే చర్మవ్యాధి ప్రపంచవ్యాప్తంగా 1-2% శాతం ఉన్నదని, ఈ రుగ్మత ఒకరి నుంచి ఒకరికి సంక్రమించే అంటూవ్యాధి కాదని, బొల్లి రావడానికి అనేక కారణాలు ఉంటాయని, సరియైన సమయంలో ఈ వ్యాధిని గుర్తించి సరియైనచికిత్సను అందిస్తే ఈ వ్యాది నివారణ చాలా సులభం అని తెలిపారు. ప్రజలు బొల్లిపైన సరియైన అవగాహన పెంచుకొని మీ పరిసర ప్రాంతాలలో ఇతరులకు దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ ఆసుపత్రిలో 2వ అంతస్తు లో దేర్మటాలజీ విభాగంలో దీనికి చికిత్సను అందిస్తున్నారని, సరైన మందులను వాడి బొల్లిని తగ్గించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇందిరాక్షి, డాక్టర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ఘనంగా సన్మానించిన ఏరియా జిఎం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కోల్ ఇండియాలో,ప్రభుత్వ రంగ సంస్థల్లో వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి క్రీడాకారులను మంగళవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం ఏ మనోహర్ ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా బిల్డింగ్ క్రీడాకారుడు బి వెంకటస్వామి,హాకీ క్రీడాకారుడు ఎస్ క్రాంతి కిరణ్ లను ఏరియా జిఎం ఏ మనోహర్ శాలువాతో ఘనంగా సన్మానించి,చెక్కులను అందజేశారు.అనంతరం జిఎం మాట్లాడుతూ,వెంకటస్వామి,క్రాంతి కిరణలు క్రీడల్లో రాణిస్తూ ఏరియాకు ఎన్నో బహుమతులు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, రామ కృష్ణాపూర్ బ్రాంచ్ కార్య దర్శి ఎండి అక్బర్ అలీ, సిఎం ఓఏఐ ఏరియా కార్య దర్శి పైడిశ్వర్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాం సుందర్, క్రీడల గౌరవ కార్యదర్శి ఎం కార్తీక్, క్రీడల సమన్వయ కర్త రవి కుమార్ పాల్గొన్నారు

TIMES OF VARTHA (26-06-24)G_times of varha main (13-2).qxd 6/26/2024 6:08 AM Page 4



# పర్మిషన్లు లేకుండా చెరువు మట్టిని తోడేస్తున్న కొత్తరకం మట్టి మాఫియా

**రాత్రి వేళలో చెరువుకుంట నుండి ట్రాక్టర్ల ద్వారా**

**మట్టిని తరలించి వేలాది టిప్పులు డంపింగ్**

**డంపింగ్ చేసిన మట్టి కుప్పలను సీజ్ చేసిన వలిగొండ తహసిల్దార్**

టైమ్స్ ఆఫ్ వార్త( జూన్ 25) వలిగొండ





మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో గత వారం రోజుల నుండి కాసనోని కుంట నుండి జెసిబిల సాయంతో 70 ట్రాక్టర్ల ద్వారా ఎలాంటి అనుమతులు లేకుండా సుమారుగా వేలాది ట్రిప్పుల మట్టిని సర్వేనెంబర్ 624 గల భూమిలో లో డంపు చేసి నిల్వ చేసిన మట్టిని వలిగొండ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తన రెవెన్యూ సిబ్బందితో ఇరిగేషన్ అధికారులు మట్టిని పంచనామ నిర్వహించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ అధికారులతో ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి వేళలో జెసిబిల సాయంతో రాత్రిపూట ట్రాక్టర్లతో మట్టిని నిలువ చేయడంతో స్థానికుల సమాచారం మేరకు మట్టిని సీజ్ చేయడం జరిగిందని ఎమ్మార్వో తెలిపారు. వారి వెంట ఆర్ఐలు మనోహర్, కరుణాకర్, ఇరిగేషన్ ఈఈ శిల్ప సిబ్బంది వీఆర్ఏ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు..

## రైతు నేస్తం కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



పంటల సాగు విధానంలో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సహాయ పరిశోధన సంచాలకులు మల్లారెడ్డి తెలిపారు. భిక్కనూరులోని రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు పలు సూచనలు అందించారు. యాజమాన్య పద్ధతులు పంటలు సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుందన్నారు కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ అపర్ణ, మండల వ్యవసాయ అధికారి రాధా, రైతులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ డే



**అరెస్ట్ అయిన బిజెపి నాయకులకు ఘన సన్మానం**

**ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజి ఆచారి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు అధ్యక్షతన ఎమర్జెన్సీ డే జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజీ అచారీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ సమయంలో జైలుకు వెళ్లిన పుప్పాల రాజేందర్, ఉల్సే రాజేశ్వర్. పోల ఆంజనేయులు, జలగం వెంకట్ రెడ్డి, సిలివేరి శ్రీధర్, భలసాని గోవర్ధన్, రవినాథ్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం తల్లోజీ అచారీ మాట్లాడుతూ.. 1971 ఎన్నికల్లో ఇందిరా గాంధీ ఉత్తరప్రదేశ్ లోని రాయబరేలీలో పోటీ చేసి గెలిచారని, అమేపై పోటీ చేసి ఓడిపోయిన రాజ్ నారాయణ్ ఇందిరా గాంధీ ఎన్నికలో గెలిచెందుకు పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగం పాల్పడ్డారు అని అరోపిస్తు అలహాబాద్ హైకోర్టులో కేసు కేశరన్నారు. ఈ కేసు 4 సంవత్సరాలు విచారించడం జరిగిందన్నారు. 1975 జూన్ 12న తీర్పు రావడంతో ఎన్నికల్లో ఇందిరా గాంధీ గెలుపు కొరకు అధికారిక దుర్వినియోగం పాల్పడిందన్నారు. ఆమె ఎన్నిక చెల్లదు అంటు, అంతే కాకుండా ఆమె 6 ఏళ్ళ పాటు ఏ ఎన్నికలో పోటీ చేయవద్దు అంటు నిషేధం విధిస్తూ తీర్పు ఇచ్చారన్నారు. అప్పుడు దేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు ఇందిరా గాంధీ రాజీనామా చేయాలి డిమాండ్ చేశారని వివరించారు. తన ప్రధాన మంత్రి పదవి, అధికారం ఎక్కడ పోతుందో అని 1975 జూన్ 25న అర్ధరాత్రి ఎమర్జెన్సీ ప్రకటించారని తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశం కానీ ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ డే వాళ్ళ భారతదేశ ప్రజాస్వామ్యా చరిత్రలో ఒక చీకటి దినం అయిందన్నారు. అంతర్గత భద్రత కారణంగా చూపి అధికారాన్ని అంటిపెట్టుకోవాలనే ఉద్దేశంతో ఎమర్జెన్సీ డే విధించారన్నారు. ఈ ఎమర్జెన్సీ 1975 నుంచి 1977 వరకు దాదాపుగా 21 నేలలు జరిగిందన్నారు. ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి మానవహక్కుల మంటలో కలిపి, ప్రజలను దారుణంగా హింసించారని ఆరోపించారు.

ఎమర్జెన్సీ విధించిన వెంటనే ప్రతి పక్షనేతలు అయిన అటల్ బిహారీ వాజపేయి, అద్వానీ, మొరార్జీ దేశాయ్ ని ఎటువంటి వారెంట్ లేకుండా ఎందుకు అరెస్టు చేస్తున్నారో చెప్పకుండా అరెస్టు చేసిన దుస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాసిన పత్రిక కార్యాలయాలకు కరెంట్ ను కట్ చేశారని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాసినా జర్నలిస్టులను అరెస్టు చేసి జైల్లో పెట్టడం జరిగిందని, ప్రజల ప్రాథమిక హక్కులను రద్దు చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నోరు ఎత్తిన వాళ్ళు అరెస్టు చేసి జైలులో పెట్టిన సందర్భాలను గుర్తు చేశారు. వాక్కు స్వాతంత్ర్యం, బావా ప్రకటన స్వేచ్ఛ పాత్రికేయలను, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎదురు తిరిగినా అందరినీ మీసా చట్టం కింద అరెస్టు చేశారని తెలిపారు. ఇందిరాగాంధీ కొడుకు సంజయ్ గాంధీ అయితే రాజ్యాంగేతర శక్తిగా మారి దేశానికే మరో రాజ్యాంగం రాద్దాం అనే ప్రయత్నం కూడా ఆ రోజుల్లోనే జరిగిందన్నారు. భవిష్యత్తులో భారతదేశం అంతా తమ కుటుంబ పాలనకే కింద ఉండేలా కోత్త రాజ్యాంగం రాయడానికి 5 గురితో కలిపి ఒక కమిటిని కూడా వేశారన్నారు. అంతే కాకుండా అప్పటికే ఉన్న రాజ్యాంగంలో తమకు అనుకూలంగా దాదాపుగా 40 సవరణలు చేయడం దారుణం అన్నారు. బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించాలని తెలిపారు. 1976 నుంచి 1977 వరకు సంవత్సరంలో 83 లక్షల మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించారన్నారు. దాదాపు 2 సంవత్సరాలు తమ దేశాన్ని గుప్పెట్లో పెట్టుకొని ప్రజల స్వేచ్ఛను పూర్తిగా హరించడం జరిగిందన్నారు. భారత ప్రజాస్వామ్యం చరిత్రలో అధికారం కోసం ప్రధాన మంత్రే నియంతగా మారిన ఒక్కేక ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాగ్గోల్ల లక్ష్మి నారాయణ, దొంతుల రవి, స్వామి యాదవ్, భారత్ భూషణ్, ఇప్పాకాయల కిషోర్, గడ్డం రాజు, విరేంధర్, శీలా శ్రీనివాస్, గిరిబాబు, కూమార్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య ప్రారంభానికి చర్యలు



**రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ**

**ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్**

**త్రాగునీరు, టాయిలెట్, విద్యుత్ మొదలగు మౌలిక వసతుల కల్పన**

**పిల్లల పోషక లోపాల నివారణ కట్టుదిట్టమైన చర్యలు**

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా బైండ్ల లక్ష్మణ్

అంగన్ వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. మంగళవారం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి పై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ గత 5 నుంచి 6 సంవత్సరాలుగా పిల్లల సంక్షేమం కోసం కృషిచేసిన ప్రముఖమైన స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంగన్ వాడి సెంటర్ల అభివృద్ధి కార్యాచరణ, పిల్లలకు నేర్పాల్సిన పాఠ్యాంశాలు, పిల్లల అభివృద్ధి తీసుకోవాల్సిన చర్యల ప్రణాళిక రూపొందించామని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు సిద్ధం చేశామని, అంగన్ వాడి సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సిన అంశాల ను వివరిస్తూ అంగన్ వాడి టీచర్లకు ప్రత్యేక బుక్ లెట్ రూపొందించామని, జూలై మొదటి వారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్ వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య పై శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు. ప్రతి అంగన్ వాడి సెంటర్ లో ప్లే మ్యాట్ ఏర్పాటు చేయాలని, దీనిని రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని, అదే విధంగా జిల్లా స్థాయిలో సంక్షేమ శాఖ వద్ద అందుబాటులో ఉన్న నిధులతో ప్రతి అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాలలో సివిల్ వర్క్స కోసం మంజూరు చేసిన నిధులను వినియోగించుకుంటూ ప్రతి అంగన్ వాడి కేంద్రంలో త్రాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు మొదలగు పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న అంగన్ వాడి శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జూలై నెలలో అంగన్ వాడి పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, అప్పటి వరకు నిర్దేశించిన పనులు పూర్తి చేయాలని అన్నారు. చిన్నపిల్లల్లో పోషక లోపాల నివారణకు కట్టెదటమైన చర్యలు తీసుకోవాలని, ముందస్తుగా పోషక లోపం గల పిల్లలను అంగన్ వాడి టీచర్ల ద్వారా గుర్తించాలని అన్నారు. ప్రతి గ్రామం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అంగన్ వాడి టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదల గణనించాలని, అవసరమైన వారికి అదనపు పౌష్టికాహారం, పోషకాలు అందించాలని అన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఉన్న 1 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, వయసుకు తగిన బరువు ఎత్తు లేని పిల్లలను గుర్తించాలని, పిల్లల లో ఉన్న ఎదుగుదల, మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తిస్తే వాటిని త్వరితగతిన పరిష రించె అవకాశం ఉంటుందని అన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 14567 ద్వారా జిల్లాలో ఎవరైనా వయోవృద్ధులు వారి పిల్లలు- సంతానము లేదా వారసులు సరిగ్గా చూసుకోనట్లయితే, వారి సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించినట్లయితే, వారికి అందాల్సిన కనీస అవసరాలతో పాటు జీవించే హక్కును కాలరాయడం, దుర్భాషలాడడం భౌతిక హింస ,శారీరక, మానసిక హింసలకు గురి చేసినట్లయితే వారిపై చట్టరీత్యా తగు చర్యలు జైలు శిక్ష మరియు జరిమానా విధించడం జరుగుతుందని ఈ సందర్భంగా సూచించడం జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు ను, అంగన్ వాడి సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సిన అంశాల ను వివరిస్తూ అంగన్ వాడి టీచర్లకు ప్రత్యేక బుక్ లెట్ రూపొందించిన, జూలై మొదటి వారం నాటికి జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్ వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య పై శిక్షణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి అంగన్ వాడి సెంటర్ లో ప్లే మ్యాట్ ఏర్పాటు చేయాలని,జిల్లా స్థాయిలో సంక్షేమ శాఖ వద్ద అందుబాటులో ఉన్న నిధులతో ప్రతి అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్, వేయించాలని అన్నారు. ప్రతి అంగన్ వాడి కేంద్రంలో త్రాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు మొదలగు పనులు పూర్తి చేయాలని అన్నారు.జిల్లా స్థాయిలో జరుగుతున్న అంగన్ వాడి శిక్షణ కార్యక్రమాలను అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.జూలై నెలలో అంగన్ వాడి పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, అప్పటి వరకు నిర్దేశించిన పనులు పూర్తి చేయాలని అన్నారు. చిన్నపిల్లల్లో పోషక లోపాల నివారణకు కట్టెదటమైన చర్యలు తీసుకోవాలని, ముందస్తుగా పోషక లోపం గల పిల్లలను అంగన్ వాడి టీచర్ల ద్వారా గుర్తించాలని అన్నారు.ప్రతి గ్రామం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అంగన్ వాడి టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదల గణనించాలని, అవసరమైన వారికి అదనపు పౌష్టికాహారం, పోషకాలు అందించాలని అన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఉన్న 1 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, వయసుకు తగిన బరువు ఎత్తు లేని పిల్లలను గుర్తించాలని, పిల్లల లో ఉన్న ఎదుగుదల, మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తిస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించె అవకాశం ఉంటుందని అన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.వృద్ధుల సంక్షేమం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 14567 ద్వారా జిల్లాలో ఎవరైనా వయోవృద్ధులు వారి పిల్లలు- సంతానము లేదా వారసులు సరిగ్గా చూసుకోనట్లయితే, వారి సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించినట్లయితే, వారికి అందాల్సిన కనీస అవసరాలతో పాటు జీవించే హక్కును కాలరాయడం, దుర్భాషలాడడం భౌతిక హింస ,శారీరక, మానసిక హింసలకు గురి చేసినట్లయితే వారిపై చట్టరీత్యా తగు చర్యలు జైలు శిక్ష మరియు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సంక్షేమ అధికారి, బ్రహ్మాజీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

**అడిషనల్ కలెక్టర్ ప్రియాంక**



టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతంచేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రియాంక అన్నారు.మంగళవారం మండల కేంద్రం లోని యంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పై సమీక్ష నిర్వహించారు అనంతరం మండలం లోని వివిధ గ్రామాలలో చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు చేసే ప్రతి పనిని నమోదు చేయాలని కోరారు. ఎంత పని చేస్తే అంత మొత్తం లో నిధులు మంజూరు చేయాలని పనులు నత్త నడకన సాగుతున్నాయని వేగవంతం చేయాలని అనుకున్న సమయం లో పనులు పూర్తి చేయాలని ఐ కె పి అధికారులను ఆదేశించారు. ఇంకా పనులు పూర్తి కానివి ఒక వారం లోపు పూర్తి చేయాలని లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ హారిసింగ్, యంఇఓ కే.గోపాల్ రావు, ఇరిగేషన్ ఏఇపి లింగయ్య, ఏపియం వెంకయ్య , ఏపిఓ నాగేష్, మండల సమైఖ్య అధ్యక్షురాలు డి.రమణ తదితరులు పాల్గొన్నారు

## ధరలు మండి పోతున్నాయి

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె ధరలు మండి పోతున్నాయి ,మంగళ వారం రోజు రోజు కు కూరగాయల ఆకు కూరలు. ధరలు ఆకాశాన్ని .తాకే విధంగా ఉన్నాయి నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఏ రోజు కారోజు కూలీ నాలి చేసుకునే పెద మధ్య తరగతి ప్రజలకు .అందుబాటులో కూరగాయల ధరలు లేక పోవడం తో ఏమి కొనే టట్టు లేదు ఏమి తినే టట్టు లేదు అన్న సంధంగా నేడు ప్రతి ఒక్కరికీ మూడు పూటలు తిండికి ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తంచేశారు వర్షాలు సరిగ్గా రాక పోవడం తో.పనులు దొరకడం లేదని ,వారం లో ఒకటి రెండు రోజులు పని దొరికితే చేసిన కష్టం కు డబ్బులు సమయానికి రావడం లేదని ఈ సమయం లో టమాటా కిలో 100 రూపాయలు బీరకాయ లు 100 పచ్చి మిర్చి కిలో 100 బెండ కాయలు కిలో 80 రూపాయలు దొండ కాయ లు 80 రూపాయలు దోసకాయలు కిలో 100 రూపాయలు ఉల్లి గడ్డలు 50 రూపాయలు అమ్మడం తో. ఏమి కొనాలి తినాలి అంటు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గురిజాల కవిత రోజు రోజుకు కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి చేసిన కష్టం అంత కూరగాయలకు కిరణం సామన్లకు అవుతుంది అధిక ధరలను తగ్గించాలని అధికారులు స్పందించి మాకు కూరగాయల ధరలు తగ్గించాలని కోరుతున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 26-06-2024
5

# రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనకు కృషి చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి మందమర్రి ఏరియాలోని కాసీపేట 2 గని ఎస్డిఎల్ ఆపరేటర్లు,కార్మికులు, సూపర్వైజర్లు, ప్రతి ఒక్కరూ రక్షణతో కూడిన మంచి ఉత్పత్తి సాధించడానికి కృషి చేయాలని గని మేనేజర్ జి లక్ష్మీనారాయణ సూచించారు. గనికి కొత్తగా వచ్చినా రెండు ఎస్డిఎల్ యంత్రాలకు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గని మేనేజర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, గనిలో పాత ఎస్డిఎల్ యంత్రాల స్థానంలో కొత్తగా వచ్చిన ఎస్డిఎల్ యంత్రాలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు.గని ఉత్పత్తి పెంచడానికి,ఎస్డిఎల్ ఆపరేటర్ల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుగా రెండు ఎస్డిఎల్ యంత్రాలను ప్రారంభించబోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గని ఇంజనీర్ కిషోర్ కుమార్, సూపర్వైజర్ నాయిని శ్రీనివాస్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, ఐఎన్టీయూసీ పిట్ కార్యదర్శి రవికిరణ్ కారుకూరి తిరుపతి, నాయకుడు రవికిరణ్, టిబిజికెఎస్ పిట్ కార్యదర్శి కారుకూరి తిరుపతి, సారంగపాణి, గొల్ల రాజేందర్, టెండల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ కళ్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూరులోని గంగమ్మ ఆలయంలో మంగళవారం ఆలయ వార్షికోత్సవాలో భాగంగా కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గంగపుత్ర సంఘం అధ్యక్షుడు రాములు తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని గంగమ్మకు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు అనంతరం కళ్యాణం నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం, సాయంత్రం అమ్మవారికి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాల సమర్పణ కార్యక్రమం ఉంటుందన్నారు.

# విద్యుత్ స్తంభాలను తొలగించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



పాఠశాలలో ప్రమాద కరంగా ఉన్న రెండు విద్యుత్ స్తంభాలను తొలగించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. కంచర్ల లోని ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. అక్కడ ప్రమాద కరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను ఆయన పరిశీలించారు. వెంటనే విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసును ఆదేశించారు. అనంతరం పాఠశాలలో మౌలిక వసతులను పరిశీలించారు.

# ఎంపీడీవో ఆఫీసును తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

బిక్కనూర్ ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్న తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. పంచాయతీ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

# విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

## ఏఐఎస్బి ఉమ్మడి వర్ని మండల అధ్యక్షులు తగిలేపల్లి బాలకృష్ణ



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం ఈ అకాడమీక్ ఇయర్ మొదలయినా తరుణంలో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ప్రత్యేకంగా విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి వర్ని మండల అధ్యక్షులు తగిలేపల్లి బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా పుట్టగొడుగుల పుడుతునయని ఆయన పేర్కొన్నారు. అందుకని వెంటనే విద్యా హక్కు చట్టాన్ని తీసుకరావాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వని కోరారు. రెండు లక్షల ఉద్యోగలను వెంటనే భర్తీ చేయాలనీ,స్కాలర్షిప్ లను పీజు రియాంబర్స్మెంట్ లను విడుదల చేయాలనీ,ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు వెంటనే కట్టించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వని కోరారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్





ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని జిల్లా ప్రజల వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలియజేశారు. మంగళవారం కలెక్టర్ చాంబర్లో జిల్లా అధికారుల తో ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని గురించి పట్టణాలలో మండలంలో స్వయం సహాయక బృందాలు, పట్టణాభివృద్ధి సంస్థ రిసోర్స్ పెర్సన్స్ ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలనీ అధికారులను ఆదేశించారు . చేతివృత్తుల వారి సంఖ్య గణనీయంగా ఉన్నదని, కమ్మరి కుమ్మరి ,వడ్రంగి ,మంగలి ,చాకలి, వడ్డెర ,అవసలి ,కంసాలి ,కులవృత్తుల వంశ పారపర్యం గా కొనసాగిస్తున్న వారందరినీ విశ్వకర్మలు గా పిలుస్తున్నామని , ఈ క్రమంలో 18 కులవృత్తుల వారి జీవితాల్లో వెలుగు నింపడమే ఈ పథకం యొక్క ఉద్దేశం అని అన్నారు. ముఖ్య ఉద్దేశం చేతి వృత్తుల వారందరినీ కళా నైపుణ్యం కాలాను గుణంగా వారి ఉత్పత్తులు వాటి ప్రత్యేకతలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించాలని అన్నారు స్వయం ఉపాధిగా తమ తమ వృత్తిలో చేతి పనిముట్లు ఉపయోగిస్తూ జీవించే వడ్రంగి పనులవారు,ఇనుప పనిముట్లు చేసే కమ్మరి ,కంసాలి వారు,చర్మకార వృత్తిలో ని మోచీలు, వీధుల్లో తిరుగుతూ తాళాలు ఇతర మరమతులు చేసేవారు, బీట కమ్మరీ, బంగారు, వెండి తయారు చేసే అవసలివారు , కుండలు చేసే కుమ్మరి, బుట్టలల్లే మేదరి వారు, ఇంటి నిర్మాణ పనుల్లో ఉండే ఉప్పరి వారు, పొరకలు, తట్టలు చేసే ఎరుకల వారు ,బొమ్మలు చేసేవారు, చాకలి, మంగలి ,పువ్వులు అల్లే వారు, దర్జీ , చేపలు పట్టే వలలు తయారు చేసేవారు ,మొత్తం 18 కులవృత్తులు ఈ పథకానికి అర్హులు అని తెలియజేశారు .పనిముట్లకు ప్రోత్సాహకం గా 15,000 రూపాయలు అందించడం తో పాటు గుర్తింపు కార్డ్, ధృవీకరణ పత్రం అందజేస్తారని తెలిపారు.మొదటి విడత లక్ష రూపాయల వరకు రుణసదుపాయం గా అందజేస్తారని తిరిగి 18 మాసాలలో చెల్లించాలని,రెండవ విడత రెండు లక్షల వరకు లోన్ అందజేస్తారని, 36 నెలల్లో తిరిగి చెల్లించాలని పేర్కొన్నారు. పి ఏం స్వనిధి ముద్ర , పి ఏం ఇ జి పి ద్వారా లోన్ పొంది తిరిగి చెల్లించడం లో విఫలమైన వారికీ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి అనర్హులని తెలిపారు . నైపుణ్యం పెంపు దాల, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహకం వ్యాపార అవకాశాల పెంపుదలకు సంబంధించిన ముఖ్య ంశాలు ఉంటాయి. పిఎం విశ్వకర్మ పోర్టల్లో వివరాలు పొందు పర్చారని తెలిపారు. సాంప్రదాయ కళలకు నైపుణ్యానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిరంతరం సంభవిస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని,ఆధునిక పద్ధతులతో శిక్షణ 5 రోజులు నుండి ఏడు రోజుల పాటు శిక్షణ అందిస్తారని, శిక్షణ పొందినవారికి రోజుకు 500 స్టైఎడ్ అందిస్తారని, ప్రాథమిక కళ నైపుణ్య శిక్షణ, ఆధునిక కళ నైపుణ్యం పెంపు కోసం 15 రోజుల పైచిలుకు శిక్షణ ప్రతిరోజు 500 స్టైపడ్ ను అందిస్తారని తెలిపారు. శిక్షణ పొందిన వారికీ నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ధృవీకరణ లను అందజేస్తారని అన్నారు ఆధార్ కారు,బ్యాంకు ఖాతా, రేషన్ కార్డు తో , డిజిటల్ సేవా కేంద్రాలలో ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు . గ్రామపంచాయతీ లేదా మున్సిపల్ వారి వివరాలను ధృవీకరిస్తారు. జిల్లా అమలు కమిటీ ఆమోదముద్ర వేస్తుంది .ఎమ్ ఎస్ ఎం ఈ, ఎం ఎస్ డి ఇ బ్యాంకు, తదితర అధికారులతో కూడిన కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో భాగంగామెదక్ జిల్లా నుండి 1534 దరఖాస్తులు స్టేజ్ ల వారీగా త్వరితగతిన ప్రణాళిక బద్ధంగా క్లియర్ చేసే విధంగా చర్యలు తీసుకున్నామని వివరించారు .చేతి, కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారిలో సామర్థ్యం మెరుగుపరిచి ఉత్పాదకత నాణ్యత, ఉత్పత్తులను పెంచడం ఈ పథకం ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ గుల్షన్ సింగ్,జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కృష్ణమూర్తి, డి ఆర్డి ఓ శ్రీనివాస్ రావు,పిడి మెప్మా ఇందిరా, ఎస్సీ ఎస్టీ అభివృద్ధి అధికారి విజయ లక్ష్మి, బీసీ అభివృద్ధి అధికారి నాగరాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ నరసింహ మూర్తి , రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# మాక్లూర్ మండల సర్వసభ్య సమావేశం

## ముఖ్యఅథితిగా హాజరైన జెడ్పి చైర్మెన్



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల 24వ సాధారణ సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ మాస్తా ప్రభాకర్ అధ్యక్షతన లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితిగా జిల్లాపరిషత్ చైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు హాజరయ్యారు. ఈ సందర్భముగా ఎంపీపీ. చైర్మెన్ మాట్లాడుతూ పదవులు శాశ్వతం కాదనని, ప్రజలకు అవసర నిమిత్తం సేవచేయడం ముఖ్యమని అన్నారు. ఎంపీటీసీ లు. ప్రభుత్వ అధికారులని ఇద్దేశించి మాట్లాడుతూ ఈ 5 సంవత్సరాలకాలంలోని అందరూ వెన్నంటి యుండి పాలనలో సహకరించి ప్రజల మెప్పుపొందడం మీ సహకారముతో సాధ్యమయ్యిందని, దానికి ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలియజేశారు.అయాశాఖలకు సంబంధించిన అధికారులకు మా అధికారంలో తోడ్పాటు యుండి సహకారం అందించారని తెలియజేశారు. అధికారంలో యున్న లేకున్నా ప్రభుత్వ అధికారులు ప్రజలు కోరి మీ వద్దకు వస్తే తప్పకుండ కాదానకుండా, పని చేసిపెట్టలన్నారు. ప్రజలసొమ్ము కొందరు మాక్లూర్ సొసైటీలో అధికారబలం తో ధోసుకున్నారని పత్రికల కథనం ద్వారా తెలిసిందని ఇట్టి దానిపై విచారణ జరిపి అధికారులతొ రికవరి చేయిస్తామని తెలియజేశారు. కార్యక్రమములో వీరితోపాటు ఎం ఆర్ ఒ షబ్బీర్, ఎంపీడీఓ శ్రీమతి క్రాంతి ఎంపీఓ శ్రీనివాస్. ఆయా శాఖల అధికారులు ఎంపీటీలు పాల్గొన్నారు.

# పురపాలక సంఘం బాన్సువాడ తైబజార్ వేలం పాట

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో మంగళవారం జరిగినటువంటి తైబజార్ వేలం పాట వివరములు ఈ క్రింది విధంగా ఉన్నాయి. ఈ తై బజార్ వేలం 9 మాసంల వరకు మాత్రమే అనగా మార్చి 31 2025 వరకు కొనసాగునని మున్సిపల్ సిబ్బంది తెలిపారు.మేకల సంత.రూ. 33,10,000=00, రోజువారి సంత రూ. 7,00,000=00,వారం సంత రూ. 10,10,000=00 పైన చెప్పబడిన సంతలను గుత్తేదారులు పాట పాడి కైవసం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ జంగం గంగాధ ర్, వైస్ చైర్మన్ షేక్ జుబేర్,కమిషనర్ శ్రీహరి రాజు, పురపాలక సంఘం పాలకవర్గం సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# లీటరు పాలపై రూ. 2 పెంచేసిన కర్నాటక

## బుధవారం నుంచి కొత్త ధరలు అమలులోకి రానున్నవన్న కెఎంఎఫ్

## ఇది 'ప్రజా వ్యతిరేకం' అని విమర్శించిన బిజెపి

బెంగళూరు: కర్నాటక మిల్క్ ఫెడరేషన్ (కెఎంఎఫ్) మంగళవారం లీటరు పాలకు రూ. 2 పెంచింది. అంతేకాదు ఇప్పుడున్న 500 మి.లీ , 1000 మి.లీ ప్యాకెట్లకు అదనంగా 50 మి.లీ వినియోగదారులకు ఇవ్వనున్నది. ఈ మార్పుతో నందినీ 550 మి.లీ టోన్డ్ మిల్క్(బ్లూ) రూ. 24, 1050 మి.లీ ప్యాకెట్ రూ. 44 కానున్నది. ఏడాదిలో ఇలా పాల ధరను పెంచడం ఇది రెండోసారి. కాగా కొత్తగా పెంచిన ధరలు రేపటి నుంచి(బుధవారం) అమలులోకి రానున్నది. గతంలో 2023 జులైలో లీటరు పాలకు రూ. 3 పెంచారు. కాగా కర్నాటక మిల్క్ ఫెడరేషన్ ఇతర ఉత్పత్తులు అంటే పెరుగు తదితర పాల పదార్థాల ధరలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండబోదు. స్టాకులో ఉన్న ప్యాకట్లపై ఉన్న రేట్లే వాటికి వర్తిస్తాయని, అవి అయిపోయాక వచ్చే కొత్త స్టాకు మీదే ధరల ప్రభావం ఉంటుందని కర్నాటక పాల సమాఖ్య తెలిపింది. కర్నాటక పాల ధరలు ఇతర రాష్ట్రాలు కేరళ, ఢిల్లీ, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తో పోల్చుకుంటే తక్కువేనని కర్నాటక మిల్క్ ఫెడరేషన్ పేర్కొంది.

# జూలూరుపాడు

# రోడ్డు సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

## - ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన చంద్రుగొండ మండల కాంగ్రెస్ నాయకులు

## - పనులను త్వరితగతిన వేగంతో పూర్తి చేయాలి ఎమ్మెల్యే జారే



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

చంద్రుగొండ, డోర్నకల్ ఆర్ అండ్ బి రహదారికి ఇటీవల మంజూరైన సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ను చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి స్వీట్లు తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.చంద్రుగొండ మండల కేంద్రంలోని ప్రజలకు ఎన్నో ఏళ్లుగా సైడ్ డ్రైనేజీ నిర్మాణం లేకపోవడంతో వర్షాకాలంలో వర్షపు నీరు ఇళ్లల్లో చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. గత ప్రభుత్వం కేవలం కాగితాలపైనే డ్రైనేజీ చూపించి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కృషితో డ్రైనేజీ నిర్మాణ పనులకు గ్రీన్ సిగ్నల్ లభించిందన్నారు. మండల కేంద్ర ప్రజలకు డ్రైనేజీ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించడం జరిగిందన్నారు. డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరితగతిన వేగంతో పూర్తిచేయాలని సధర్ కాంట్రాక్టర్ ఉప్పతల ఏడుకొండలును ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, గాదె శివప్రసాద్, సంకా శంకర్, ఫజల్ బక్స్, చలపతి, రాయల రమేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నార్ను

# రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీని కలిసిన మాజీ స్పీకర్ పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

డిల్లీలోని తెలంగాణ ముఖ్యమంత్రి అధికార నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీ , రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, శాసన సభ్యులు, నాయకులతో మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి . ఆయనతోపాటుఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, ఉన్నారు.

# చేతిపంపు బోరును ప్రారంభించిన ఎస్సై మధుబాబు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని, తూటికుంట్ల గ్రామం లో సిలువ బొమ్మ దగ్గర హెూప్ చారిటబుల్ సొసైటీ వారిచే వేయించిన మంచినీళ్ళ బోరు ను ప్రారంభించిన బోనకల్ ఎస్సై మధు బాబు, అనంతరం ఆయన మాట్లాడుతూ,గ్రామంలో ప్రజలకు ఉపయోగ సేవ కార్యక్రమాలు చేస్తున్న హెూప్ చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందించారు,ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ తుళ్లూరి రమేష్ ,గ్రామ మాజీ సర్పంచ్ నోముల వెంకట నరసమ్మ పాస్టర్లు పాలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తుళ్లూరు లక్ష్మీ నరసయ్య తుళ్లూరు కొండలరావు పాపినేని వెంకటయ్య పాపినేని అప్పారావు పాపినేని వెంకట్రావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
26-06-2024



# బాలిక విద్యను బలోపేతం చేయడమే కేజీబీవీ లక్ష్యం







## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మంగళవారం రేగోడు కేజీబీవీని పరిశీలించారు. విద్యార్థిని లకు అందుతున్న బోధనా విధానాన్ని, మెనూ పరిశీలించారు. ముందుగా విద్యార్థినుల ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు .అనంతరం విద్యార్థులకు అందుతున్న ఆహార పదార్థాలను మెనూ స్వయంగా పరిశీలించారు.స్టోర్ రూమ్ను పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూర గాయలు పప్పు దినుసులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత ప్రాథమిక స్థాయిలలో. ప్రాథమిక స్థాయిలో బోర్డింగ్ సౌకర్యాలతో కూడిన రెసిడెన్షియల్ పాఠశా లలను ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలోని వెనుకబడిన సమూహాల బాలికలకు నాణ్యమైన విద్య సాధ్యమయ్యేలా మరియు అందుబాటులో ఉండేలా చేయడం కేజీబీవీ యొక్క లక్ష్యం చెప్పారు. విద్యార్థినిల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని నాణ్యమైన మెనూ అందించాలని కేజీబీవీ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తగు సూచనలు చేశారు.ఈ కేజీబీవీ ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపైనే మురుగునీరు.. ఇబ్బందుల్లో వాహనదారులు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





మురుగునీటి కాల్వలు లేక రోడ్లపై మురుగు నీరు ప్రవహించడంతో కాలనీ వాసులు ప్రయాణికులు, వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై మురుగు నీరు ప్రవహించకుండా గ్రామ పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోక పోవడంతో రాత్రి సమయాల్లో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు.అంతే కాకుండా దుర్గంధం వెదజల్లుతూ కాలనీలో దోమల బెడద ఎక్కువై రోగాల బారిన పడుతున్నామని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు.గ్రామంలో నుండి వచ్చే మురుగు నీరు బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారి పైనే ప్రవహిస్తుం డడంతో రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా గత కొన్ని సంవత్సరాల కాలంగా 9వ వార్డులో రోడ్డుపైనే మురుగునీరు ప్రవహిస్తున్నా గ్రామపంచాయతీ మాత్రం తమకేమీ పట్టనట్లుగా వహించడంతో కాలనీ వాసులు, ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.రాత్రి సమయాల్లో ప్రయాణం చేసే వాహనదారులు రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీటి వల్ల జారిపడి గాయాల పాలవుతున్నారు. రోడ్లపై వెళ్లే పెద్దపెద్ద వాహనాల వల్ల మురుగునీరు ద్విచక్రవాహనంపై వెళ్లే వారిపై పడుతుందని ద్విచక్ర వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డుపై మురుగునీరు ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# క్రీడా పాఠశాల ప్రవేశాలకు విద్యార్థుల ఎంపిక

## - మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ




టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

తెలంగాణ క్రీడ పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశానికి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం జిల్లా విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశానికి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేస్తున్నామన్నారు అందులో భాగంగా.. ఈనెల 27వ తేదీన మండల వనరుల కేంద్రం వద్ద క్రీడలు నిర్వహించి క్రీడల్లో రాణించిన 20 మంది బాలికలను, 20 మంది బాలురను, ఎంపిక చేసి జిల్లా స్థాయిలో జరగబోయే పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. అక్కడ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి క్రీడా పాఠశాలలో చేర్పించుకోవడం జరుగుతుందన్నారు. విద్యా అర్హత 31-8 -2016 లోపు జన్మించి ఉండాలి. ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు, సడి సర్టిఫికేట్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో, పాల్గొనాలని తెలిపారు.

# రైతులతో వ్యవసాయ శాఖమంత్రి వీడియో కాన్ఫరెన్స్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





పంట సాగు చేస్తున్న రైతులకే రైతు బరోసా ఇవ్వాలని,పది ఎకరాలలోపు రైతులకే రైతు బరోసా అమలు చేయాలని బోధన్ నియోజక వర్గంలోని పలు మండలా లకు చెందిన రైతులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మంగళ వారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులతో జరిపిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభిప్రాయ సేకరణలోఎడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులు తమ తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.బోధన్ నియోజక వర్గంలోని బోధన్, ఎడపల్లి, రెంజల్, కోటగిరి, రుద్రూర్, నవీపేట్ మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.ఈమేరకు వ్యవసాయ శాఖ మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎడపల్లి రైతు వేదిక నుండి రైతుల అభిప్రాయం అడగగా ఎడపల్లికి చెందిన ఆకుల శ్రీనివాస్ తమ అభిప్రాయాన్ని మంత్రికి వ్యక్తం చేశారు. రైతు బరోసాలో పదిఎకరాలకు పైబడిన రైతులు, రియల్ ఏస్టేట్ లో బాగంగా తమ భూములను వెంచర్లుగా మార్చిన వారివి, పంటలు పండించకుండానే రైతు బరోసా తీసుకుంటున్న వారిని తొలగించి, నిజమైన రైతులకే రైతు బరోసా అమలు చేయాలని కోరారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ ఈఅంశంపై రైతుల అభిప్రాయాలు సేకరించారు. సేకరించిన అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదికరూపంలో అంజేస్తామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సెన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మమ్మద్ హుస్సేన్ ఏడి ఏకే సంతోష్, ఎడపల్లి బోధన్ నవీపేట్ రెంజల్ కోటగిరి వర్ని వ్యవసాయ అధికారులు రైతులు మల్కారెడ్డి,మల్లెపూల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్,ఎల్లయ్య యాదవ్, లింగం, కామప్ప, రెండు నియోజక వర్గాలలో బాన్సువాడ మరియు బోధన్ నియోజకవర్గాల రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే జారే

## - నియోజకవర్గంలోని పలు సమస్యలు కలెక్టర్ కు వివరించిన ఎమ్మెల్యే జారే



టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జితేష్ పాటిల్ ను మంగళవారం అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా నియోజకవర్గ వ్యాప్తంగా పోడు భూముల పట్టాలు అందరికీ పంపిణీ చేయకపోవడంతో పోడుసాగు దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. వాటి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని కోరారు.గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేస్తామని డీడీలు కట్టించుకున్న యాదవ,కురుమ, సోదరులకు డిడిల అమౌంట్ ను తిరిగి ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. అలాగే జాతీయ రహదారులపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ పూర్తి స్థాయిలో వెలగకపోవడంతో వాహనదారులతో పాటు ప్రయాణికులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే ఆ సమస్యను కూడా పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు. సమస్యలన్నీ సానుకూలంగా విన్న కలెక్టర్ తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, చంద్రుగొండ,అన్నపురెడ్డిపల్లి,దమ్మపేట,మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# చదువుల్లో రాణిస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహకాన్ని అందజేస్తున్న భాగం ఫౌండేషన్

## పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న భాగం రాకేష్ నీ అభినందించిన తాసిల్దార్ పున్నం చందర్



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి మంగళవారం భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. మండల పరిధిలోని చిరునోముల గ్రామానికి చెందిన వేమా అరవింద్, చిరునోముల ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ, 2023-24 విద్యా సంవత్సరానికి గానూ జిల్లా పరిషత్ పాఠశాలల 10వ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలంలో ప్రథమ ర్యాంకు సాధించాడు. అతని ప్రతిభను ప్రోత్సహిస్తూ భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తహసిల్దార్ పున్నం చందర్ ,ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాధాకృష్ణ చేతుల మీదుగా విద్యార్థికి రూ 5వేల ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ క్రమశిక్షణ సంకల్ప బలంతో విద్యార్థులు సులభంగా లక్ష్యాన్ని చేదించవచ్చున్నారు. విద్యార్థికి అభినందనలు తెలిపారు.చదువులలో రాణిస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహాన్నిస్తున్న భాగం సేవ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు ,వారి సేవా నిరతికి. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న భాగం రాకేష్ కి అభినందనలు తెలిపారు. చదువులలో రాణిస్తున్న విద్యార్థులను, సామాజికపరమైన సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి పలు స్వచ్ఛంద సేవా సంస్థలు మరింత ముందుకు రావాలని కోరారు.

# అండర్ పాస్ లు వద్దు ఫ్లై ఓవర్ లే ముద్దు. కార్పొరేటర్ కళ్లెం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్.బి.నగర్ ప్రతినిధి:



రోడ్లు భవనాల శాఖ అధికారులు ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా అండర్ పాస్ నిర్మాణాలు చేపడుతున్నారని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. వనస్థలిపురం పనామా చౌరస్తా వద్ద నిర్మిస్తున్న అండర్ పాస్ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేసి ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని ఆయా డివిజన్ల బిజెపి కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ అండర్ పాస్ నిర్మించడం వలన రోడ్డు ఇరువైపులా ఉన్న కమర్షియల్ షాప్స్ వారికి బిజినెస్ తగ్గి వ్యాపారం దెబ్బతింటుందని, దీంతోపాటుగా పరిసర ప్రాంతాల కాలనీవాసులకు సమస్యలు ఉత్పన్నమవుతాయని, కావున అండర్ నిర్మాణాల పనులను నిలిపివేసి ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పనామా వద్ద కాకుండా హయత్ నగర్ చౌరస్తా వద్ద కూడా అండర్ పాస్ నిర్మాణం ఉన్నదని, ఒకవేళ హయత్ నగర్ చౌరస్తాలో అండర్ పాస్ నిర్మాణం చేపట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తే అడ్డుకుంటామని, అండర్ పాస్ కు బదులుగా పిల్లర్లతో కూడిన ఫ్లైవుర్ నిర్మాణ పనులు చేపట్టాలని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, బద్దం ప్రేమహేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, వివిధ కాలనీల సంక్షేమ సంఘం నాయకులు,బిజెపి నాయకులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# జనసంచారం చేసే స్థలాల వద్ద వ్యర్థాలు వేసే వారిపై చర్యలు తీసుకోవాలి

## - మండల బిజెపి నాయకులు డిమాండ్

చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త



నిత్యం ప్రజలు సంచరించే ప్రాంతాల్లో కొంత మంది వ్యాపా రస్తులు వ్యర్థాలను ఇష్టం వచ్చిన ట్లుగా వేయటం వల్ల ప్రజలకు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని వ్యర్థాలు వేసే వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని మండల బిజెపి నాయ కులు డిమాండ్ చేశారు.. మంగళ వారం ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న చెరువు కట్టపై ఉన్న ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద కొంతమంది చికెన్ షాప్ నిర్వాహకులు, నూడిల్స్ పాయింట్స్ యజమానులు, అలాగే హోటల్ నిర్వాహకులు, మాంసం వ్యర్థాలను, కవర్లు, కుళ్లిపోయిన తినుబండారాలు, వేయడంతో ఆ ప్రాంతంలో వెళ్లే గ్రామస్తులు, భక్తులు, దుర్వాసన భరించలేక అనారోగ్యాలకు గురవుతున్నారు.. ఇదే విషయం గతంలో పంచాయతీ అధికారులకు తెలియజేసినప్పటికీ కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో వ్యాపారస్తులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు వ్యర్థాలు వేసే వారిని గుర్తించి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మండల కేంద్రంలో వ్యాపారస్తులు సైతం వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ చెత్తను, వ్యర్థాలను, వేయకుండా గ్రామపంచాయతీ అధికారులకు సహకరించి గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య, జిల్లా నాయకులు నల్లమోతు రఘుపతిరావు, హిందూ యాక్టివిస్ట్ మరకాల రవీందర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు బుక్య రాంపండు, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యపై తక్షణమే స్పందించిన అధికారులు





## పైప్ లైన్లకు మరమ్మతులు చేపట్టి గ్రామంలో త్రాగునీరు సరఫరా

టైమ్స్అఫ్ వార్త - బోనకల్

గత కొన్నిరోజులుగా గ్రామ ప్రజలకు త్రాగు నీటి సమస్య ఎదుర్కోవడంతో జరిగింది తాజాగా గ్రామాలకు నిత్యవసరమైన నీటిని పరిష్కరించడం కొసం స్వయాన ఎంపిడిఓ లకావత్ రాజు,ఎంపీఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి స్వయంగా గ్రామంలో పర్యటించి పరిశీలించడం జరిగింది. గ్రామపంచాయతీ స్పెషల్ అధికారులు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పగిలిపోయి,జామ్ అయినా పైపులను వెంటనే మరమ్మతులు చేపట్టేలా ఆదేశాలు జారీ చేశారు. పగిలిన పైప్ లను అలాగే గ్రామంలో ఉన్న చేతి పంపులను పంచాయతీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి చౌరవతో వాటిని బాగు చేయడం జరిగింది.నీటి సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి గ్రామపంచాయతీలో ప్రజలకు నీటిని అందించేందుకు కృషి చేయడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.త్వరలోనే మిగిలిన చేతిపంపులను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని పంచాయతీ సెక్రెటరీ జోగారావు,స్పెషల్ అధికారులు ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది,మల్టీపర్పస్ వర్కర్స్ పాల్గొన్నారు.




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
26-06-2024




# ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**

**పిడిఎస్‌యు ఆధ్వర్యంలో హనుమకొండ డిఇఓ డాక్టర్ ఎం.డి.అబ్దుల్ హై కి వినతిపత్రం**

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:




ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ డి.ఇ.ఓ. డాక్టర్ ఎం.డి అబ్దుల్ హై కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందం గా సమర్పించారు. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ..... విద్యాసంస్థలు ప్రారంభమై 15 రోజులు కావోస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లోని సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా మారిందని, దళిత, గిరిజన, బడుగు, బలహీన పేదవర్గాల విద్యార్థులు సమస్యలతో సతమతమవుతూ చదువులు కొనసాగించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు లేక, బాత్రూం, లెట్రిన్ రూమ్స్ వంటి సౌకర్యాలు లేక, సరిపడ ఉపాధ్యాయులు లేక, స్కూలు శుభ్రం చేసే స్కావెంజర్లు లేక ప్రభుత్వ విద్యా వ్యవస్థ కుంటుపడుతున్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సరిపడా పాఠ్య, నోట్ పుస్తకాలు, టై, బెల్టు, షూస్ సకాలంలో పూర్తిస్థాయిలో అందించకపోవడంతో అనేక అవస్థలు పడుతూ చదువులు కొనసాగించాల్సి వస్తుందని తెలి పారు. మరోవైపు ప్రభుత్వా నిబంధనలు పాటించకుండా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు రకరకాల తోక పేర్లతో పదుల సంఖ్యలో అక్రమంగా బ్రాంచ్ లను ఏర్పాటు చేసుకొని, విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి లక్షలాది రూపాయల ఫీజులను గుంజుతూ విద్యను పూర్తిగా వ్యాపారమయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలని, అన్ని స్కూల్స్ లో స్కావెంజర్లను నియమించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లు, ఫ్యాన్స్, లైబ్రరీ, బాత్రూమ్స్ సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు నర్సయ్య, పి.రాజ్ కుమార్, ఉదయ్, ఏం. రమేష్, అనిల్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో లోపించిన సమయపాలన

**హాజరు పట్టీలో ఫుల్.. విధులలో నిల్.. మధ్యాహ్నమే ఆసుపత్రికి తాళాలు వేసిన వైద్య సిబ్బంది**









టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. పేరుకు పదిమంది వైద్యులు, వైద్య సిబ్బంది ఉన్నా, హాజరు పట్టీలో కనిపిస్తారే తప్ప, ఆసుపత్రి నిర్వహణ(విధుల)లో కనిపించడం లేదు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ఈ సమయంలో బాధ్యతగా పనిచేయాల్సిన వైద్యులు, సిబ్బంది ఇష్టారీతిన వ్యవరించడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సమయపాలనను వైద్యులు, సిబ్బంది ఏమాత్రం పాటించకుండా మధ్యాహ్నం ఐతే చాలు అన్నట్లుగా ఆసుపత్రులకు తాళాలు వేసి, విధుల నుండి జారుకుంటున్నారు. మంగళవారం ఇలాంటి సంఘటనే పర్వతగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. మధ్యాహ్నం మూడు గంటలలోపే వైద్యులు, సిబ్బంది ఏ ఒక్కరు కూడా పత్తా లేకుండా విధులను విస్మరించి వెళ్లిపోయారు. దీంతో మేమేం చేయాలని భావించిన స్వీపర్, వాచ్మెన్ లు సైతం ఆసుపత్రికి తాళాలు వేసిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వైద్యులు, సిబ్బంది గైర్హాజరు తీరుపై ఆసుపత్రి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంతిని వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు చెప్పడం గమనార్హం. హాజరు పట్టీలో డాక్టర్లు, సహా సిబ్బంది హాజరైనట్లు ఉన్నా... ఆసుపత్రిలో ఏ ఒక్కరు కనిపించని తీరు అధికారుల నిర్లక్ష్యపు ధోరణికి అద్దం పడుతుంది. జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో గోపాల్ రావు స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న పర్వతగిరి ప్రభుత్వాసుపత్రిలో ఇలా జరగడంపై సర్వత్ర చర్చనీయాశంగ మారింది.

# నేరేడుమెట్‌లో బాలికపై ఐదుగురు గ్యాంగ్ రేప్

హైదరాబాద్: సికింద్రాబాద్ ప్రాంతం నేరేడుమెట్ లో దారుణం వెలుగులోకి వచ్చింది. మైనర్ బాలికపై ఐదుగురు యువకుల గ్యాంగ్ రేప్ కు పాల్పడ్డారు. మైనర్ అమ్మాయిని ట్రాప్ చేసి నేరేడు మెట్ తీసుకువెళ్లి గ్యాంగ్ రేప్ కు యువకులు పాల్పడ్డారు. కాచిగూడలో ఉంటున్న మైనర్ అమ్మాయికి యువకులు గంజాయి అలవాటు చేశారు. మైనర్ అమ్మాయి గంజాయి మత్తులోకి దిగగానే యువకులు అత్యాచారం చేశారు. జరిగిన ఘోరాన్ని తల్లికి చెప్పకుండా మైనర్ అమ్మాయి దాచిపెట్టింది. మైనర్ అమ్మాయి శరీరంలో మార్పులు రావడంతో తల్లి గమనించి నిలదీసింది.



జరిగిన ఘోరాన్ని తల్లికి మైనర్ బాలిక వివరించింది. కాచిగూడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి పోలీసులు నేరేడ్ మెట్ కు బదిలీ చేశారు. మైనర్ బాలికపై అత్యాచారం చేసిన యువకుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్‌వాడి అభివృద్ధి..






**రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ**

**ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్**

**త్రాగునీరు, టాయిలెట్, విద్యుత్ మొదలగు మౌళిక వసతుల కల్పన**

**జూలై మొదటి వారం నాటికి అంగన్వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య బోధనపై శిక్షణ పూర్తి**

**పిల్లల పోషక లోపాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు**

**పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి**


టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడీలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. మంగళవారం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అంగన్ వాడీ కేంద్రాల అభివృద్ధిపై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను, జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, పిల్లలలో పోషక లోపం నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ, అంగన్ వాడీ సెంటర్లలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్ వాడీ పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందన్నారు. గత 5 నుంచి 6 సంవత్సరాలుగా పిల్లల సంక్షేమం కోసం కృషిచేసిన ప్రముఖమైన స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధి కార్యాచరణ, పిల్లలకు నేర్పాల్సిన పాఠ్యాంశాలు, పిల్లల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల ప్రణాళిక రూపొందించామని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు సిద్ధం చేశామని, అంగన్ వాడీ సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సిన అంశాలను వివరిస్తూ అంగన్ వాడీ టీచర్లకు ప్రత్యేక బుక్ లెట్ రూపొందించామని, జూలై మొదటి వారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్ వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు. ప్రతి అంగన్ వాడీ సెంటర్ లో ప్లే మ్యాట్ ఏర్పాటు చేయాలని, దీనిని రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని, అదే విధంగా జిల్లా స్థాయిలో సంక్షేమ శాఖ వద్ద అందుబాటులో ఉన్న నిధులతో ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో సివిల్ వర్క్స్ కోసం మంజూరు చేసిన నిధులను వినియోగించు కుంటూ ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో త్రాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు మొదలగు పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న అంగన్ వాడీ శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, అంగన్ వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జూలై నెలలో అంగన్ వాడీ పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, అప్పటి వరకు నిర్దేశించిన పనులు పూర్తి చేయాలని అన్నారు. చిన్నపిల్లల్లో పోషక లోపాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ముందస్తుగా పోషక లోపం గల పిల్లలను అంగన్ వాడీ టీచర్ల ద్వారా గుర్తించాలన్నారు. ప్రతి గ్రామం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అంగన్ వాడీ టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదల గమనించాలని, అవసరమైన వారికి అదనపు పౌష్టికాహారం, పోషకాలు అందించాలని అన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఉన్న 1 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, వయసుకు తగిన బరువు ఎత్తు లేని పిల్లలను గుర్తించాలని, పిల్లలలో ఉన్న ఎదుగుదల, మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తిస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించె అవకాశం ఉంటుందని అన్నారు. శారీరక, మానసిక వైకల్యం ఉన్న పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని అంగన్ వాడీ కేంద్రాలలో మంజూరైన సివిల్ వర్క్స్, పెండింగ్ వర్క్స్, ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో త్రాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు మొదలగు పనుల పై పూర్తి నివేదికలు రెండు రోజుల్లో సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో ఐ.సి.డి.ఎస్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కౌన్సిలర్ అనసూయ జయరాజ్ సిల్వర్ జూబ్లీ పెండ్లి వేడుక

**ముఖ్యఅతిథిగా విచ్చేసి దీవించిన పద్మదేవేందర్ రెడ్డి, లావణ్యరెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా బైండ్ల లక్ష్మణ్






మెదక్ జిల్లా పట్టణ కేంద్రంల ని 19వార్డ్ కౌన్సిలర్ జయరాజ్ అనసూయ సిల్వర్ జూబ్లీ 25 ఇయర్స్ పెండ్లి వేడుకలు వనం రెసర్ట్ గార్డెన్ లో మెదక్ కౌన్సిలర్స్, కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల మధ్య ఘనంగా పెడ్లి వేడుకలు జరుపుకున్నారు. ముందుగా వారికీ వారి కుమారుడు, చేతన్, ఆశీవేత కూతురు పెడ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతూ తీసుకరావడం తో తల్లి దండ్రులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. వీరు పద్మదేవేందరెడ్డి, లావణ్య రెడ్డి, కౌన్సిలర్స్ సమక్షంలో కేక్ కట్ చేసి నిండు నూరేళ్లు ఇలాంటి సంతోషకరమైన జరుపుకోవాలని దీవించారు. ఈ శుభ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, సాయిబాభా, గంగోత్రి, సచిన్, అంజలి, వెంకటేశం, సరిత, జాస్పర్, తదితరులు పాల్గొన్నారు. మెదక్ పట్టణానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి పాలుగొని కుటుంబ సభ్యులనూ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అనసూయ జయరాజ్ మాట్లాడుతూ మమల్ని ఆశీర్వదించడానికి విచ్చేసి నటువంటి ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 26-06-2024



## హస్తినలో సీఎం బిజీబిజీ

(మొదటి పేజీ తరువాయి)..

అత్యవసర వైద్య సేవలకు ఆటంకం కలగకుండా చూడాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఉదయం మాజీ ఎంపీ జితేందర్ రెడ్డితో కలిసి పార్లమెంట్‌లో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాతో ఆయన ఛాంబర్‌లో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా 2023–24 ఆర్థిక సంవత్సరంలో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద మూడు, నాలుగు త్రైమాసికాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి రూ.323.73 కోట్లు కేంద్రం నుంచి రావాల్సి ఉందన్నారు. ఈ నిధుల్ని తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎన్‌హెచ్‌ఎంలో 2024–25 మొదటి త్రైమాసిక గ్రాంట్ రూ.231.40 కోట్లు మంజూరు చేయాలని కోరారు. కేంద్రం నుంచి ఈ నిధులు సకాలంలో అందకపోయినా, అత్యవసర వైద్య సేవలకు అంతరాయం కలగకుండా, సిబ్బందికి ఇబ్బందులు ఎదురుకాకుండా రాష్ట్ర ప్రభుత్వమే తగు చర్యలు తీసుకుంటుందని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో భాగంగా 2023 అక్టోబరు నుంచి రాష్ట్ర వాటాతో పాటు కేంద్రం నుంచి రావాల్సిన వాటా మొత్తాన్ని తామే విడుదల చేస్తున్నామని సీఎం వివరించారు. ఇప్పటికైనా ఎన్ హెచ్ ఎం కింద తెలంగాణకు రావాల్సిన పెండింగ్ నిధులు సత్వరమే రిలీజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

సోనియాతో మాటామంతి

పార్లమెంట్‌లో దాదాపు 50 నిమిషాల పైగా అగ్రనేత సోనియా గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు. పార్లమెంట్‌కు చేరుకున్న సోనియా గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం సోనియా, ప్రియాంక గాంధీలతో కలిసి తెలంగాణ ఎంపీల ప్రమాణ స్వీకారానికి వీక్షించేందుకు వీవీఐపీ గ్యాలరీలకు వెళ్లారు. అప్పటికి తెలంగాణ ఎంపీల ప్రమాణం స్వీకారం ప్రారంభమైంది. అనంతరం యూపీలోని రారుబరేలీ నుంచి ఎన్నికైన రాహుల్ గాంధీ ప్రమాణ స్వీకారాన్ని వీక్షించారు. తెలంగాణ ఎంపీల ప్రమాణ స్వీకార సమయంలో సోనియా, రేవంత్ రెడ్డి మధ్య రాష్ట్రానికి చెందిన అంశాలు చర్చలకు వచ్చినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఇటీవల మంత్రివర్గం తీసుకున్న రుణమాఫీ నిర్ణయాన్ని రేవంత్, సోనియాకు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే నామినేటెడ్ పోస్టుల భర్తీ, ఎమ్మెల్సీల చేరికలు, మంత్రి వర్గ విస్తరణ పై కూడా చర్చించినట్లు సమాచారం.

## రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ

(మొదటి పేజీ తరువాయి)..



తదితర పథకాలకు ఏటా చేస్తున్న ఖర్చు, ఎన్నికల్లో ఇచ్చిన హామిల్లో భాగంగా రాబోయే రోజుల్లో పెరుగనున్న బడ్జెట్‌పై ఆయన సమీక్షించారు. గత ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో నిలిపేసిన వ్యవసాయ పథకాల వివరాలు, . అందుకు గల కారణాలను అయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంటల బీమా పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు. రాబోయే సీజన్లో పిలవాల్సిన టెండర్లపై చర్చించారు. రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదిక చూస్తే వ్యవసాయ కళాశాలలున్న జిల్లాలేవి? లేని జిల్లాలేవి? సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిస్థితి ఏలా ఉంది? తదితర అంశాలపై ఆరా తీశారు. రాష్ట్ర ఖజానాకు అత్యధిక ఆదాయం సమకూర్చే రంగాలేవి? ప్రభుత్వం ఏఏ రంగాలపై ఎంత ఖర్చు చేస్తున్నది తదితర వివరాలను అధికారులు వివరించారు. రాష్ట్రంలో అమల్లో ఉన్న నేతన్న చేయూత, నేతన్న బీమా పథకాలకు వాటా కింద కేంద్రం వెచ్చిస్తున్న మొత్తం, తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర విభజన తర్వాత చేనేత కార్మికుల జీవితాల్లో వచ్చిన మార్పులపైనా ఆరా తీసారు. సిరిసిల్ల కో–ఆపరేటివ్ సొసైటీ, టెక్స్ టైల్ వ్యాపారస్తులు ప్రభుత్వం నుంచి ఏ పద్ధతిలో ప్రయోజనం పొందుతున్న వివరాలను అధికారులు భట్టికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం. రైతు సంక్షేమం కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్న నేపథ్యంలో. వ్యవసాయాభివృద్ధికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు, ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రసృష్టించిన ఆఫ్ఘనిస్తాన్

### తొలిసారి టి20 ప్రపంచకప్ సెమీస్ బెర్త్

### నిర్ణయాత్మక మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై 8పరుగుల తేడాతో గెలుపు





**కింగ్స్‌టౌన్:** టి20 ప్రపంచకప్ సెమీస్‌కు చేరి ఆఫ్ఘనిస్తాన్ జట్టు చరిత్ర సృష్టించింది. ఈ టోర్నీ చరిత్రలో ఆఫ్ఘన్ జట్టు సెమీస్‌కు చేరడం ఇదే ప్రథమం. సెమీస్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ జట్టు 8పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై సంచలన విజయం సాధించింది. సూపర్–8 మ్యాచుల్లో భాగంగా తొలుత ఆస్ట్రేలియాకు ఝలక్ ఇచ్చిన ఆఫ్ఘన్ జట్టు మంగళవారం బంగ్లాదేశ్‌ను ఓడించి దర్జాగా సెమీస్‌కు చేరింది. దీంతో టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన ఆస్ట్రేలియాతోపాటు బంగ్లాదేశ్ సూపర్–8కే పరిమితమయ్యాయి. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘన్ నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 115పరుగులే చేసింది. గుర్బాజ్ (43) టాప్ స్కోరర్. ఇబ్రహీం జద్రాన్(18), రషీద్ ఖాన్(19నాటౌట్) విలువైన పరుగులు సాధించారు. అనంతరం లక్ష్య ఛేదనలో బంగ్లాను 17.5 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌట్ చేసింది. వర్షం కారణంగా డక్‌వర్త్‌లూయిస్ పద్ధతి ప్రకారం మ్యాచ్‌ను 19 ఓవర్లకు కుదించారు. టార్గెట్‌ను 114 పరుగులుగా నిర్ణయించారు. అఫ్గాన్ 8 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో సూపర్–8 గ్రూప్–1 నుంచి భారత్‌తో పాటు అఫ్గాన్ సగర్వంగా నాకౌట్ స్టేజ్‌కు వెళ్లింది. గురువారం ఉదయం 6 గంటలకు దక్షిణాఫ్రికాతో తొలి సెమీస్‌లో అఫ్గాన్ తలపడనుంది. అదే రోజు రాత్రి 8 గంటలకు భారతజట్టు ఇంగ్లాండ్‌తో రెండో సెమీస్‌లో తలపడనుంది. సూపర్–8లో మూడు జట్ల భవితవ్యం తేల్చే చివరి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. ఈ టోర్నమెంట్‌లో సంచలన విజయాలు నమోదు చేస్తున్న అఫ్గాన్ ఈసారి కూడా పట్టు వదల్లేదు. లక్ష్యం చిన్నదైనా సరే బంగ్లాను కట్టడి చేసి విజయం సాధించింది.

### రషీద్, నవీనుల్ అద్భుతం..

బంగ్లా ఇన్నింగ్స్‌లో ఓపెనర్ లిటన్ దాస్ (54) చివరి వరకూ క్రీజ్‌లో ఉన్నా తన జట్టును గెలిపించలేకపోయాడు. బంగ్లాదేశ్ నిష్క్రమణ 13 ఓవర్లప్పుడే తేలినా.. అఫ్గాన్ ఆశలకు గండి కొట్టేలా అనిపించింది. అయితే, కెప్టెన్ రషీద్ ఖాన్ (4/23), నవీనుల్ హక్ (4/26), ఫరూఖి (1/15), గుల్బాదిన్ (1/5) కీలక సమయంలో చెలరేగిపోయారు. బంగ్లాను ఒత్తిడికి గురి చేస్తూ వికెట్లు పడగొట్టారు. లిటన్‌తోపాటు సౌమ్యా సర్కార్ (10), తౌహిద్ (14) మినహా ఎవరూ రెండంకెల స్కోరు చేయలేదు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నవీనుల్ హక్‌కు లభించింది. ఈ టోర్నీలోనే ఆఫ్ఘన్ జట్టు న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలను ఓడించిన సంగతి తెలిసిందే.

### ఆఫ్ఘనిస్తాన్‌లో అంబరాన్నంటిన సంబరాలు

ఆఫ్ఘనిస్తాన్ జట్టు టి20 ప్రపంచకప్ సెమీస్‌కు చేరడంతో అక్కడి క్రికెట్ అభిమానులు అంబరాన్నంటేలా సంబరాలు చేసుకుంటున్నారు. వేల సంఖ్యలో వీధుల్లో ర్యాలీ తీశారు. టి20 వరల్డ్‌కప్‌లో బంగ్లాదేశ్‌పై నెగ్గిన ఆ జట్టు.. సెమీస్‌లోకి ప్రవేశించింది. ఆ అద్భుత సందర్భాన్ని ఆఫ్ఘన్ క్రీడాభిమానులు ఫుల్ ఎంజాయ్ చేశారు. జనం భారీ సంఖ్యలో ర్యాలీ తీస్తున్న ఫోటోలు, వీడియోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. మ్యాచ్ ముగిసిన తర్వాత టీమ్ బస్సులో వెళ్తున్న ఆఫ్ఘన్ క్రికెటర్లు కూడా పార్టీ చేసుకున్నట్లు కొన్ని వీడియోలు వచ్చాయి. నాన్‌గర్హర్ పట్టణంలో భారీ సంఖ్యలో క్రికెట్ ప్రేమికులు ర్యాలీ తీశారు. జీవిత కల నెరవేరినట్లు ఆఫ్ఘన్ కెప్టెన్ రషీద్ ఖాన్ పేర్కొన్నాడు. టోర్నీలో స్టార్ట్ చేసిన తీరు బాగుందని, న్యూజిలాండ్‌ను ఓడించిన తర్వాత తమకు నమ్మకం పెరిగిందన్నాడు. ఆ ఫీలింగ్‌ను వర్ణించే మాటలు లేవన్నాడు. ఈ వికెట్‌పై 135 స్కోరు పర్వాలేదనుకున్నామని, 20 రన్స్ తక్కువే అయినా, ఇదంతా మైండ్‌సెట్‌కు సంబంధించిన ఆట అని రషీద్ తెలిపాడు. ఆఫ్ఘన్ జట్టు సభ్యులపై కెప్టెన్ ప్రశంసలు కురిపించాడు. టీ20 లైనప్ చాలా బలంగా ఉందన్నాడు.

### స్కోర్‌బోర్డు..

అఫ్ఘనిస్తాన్ ఇన్నింగ్స్: గుర్బాజ్ (సి)సౌమ్య సర్కార్ (బి)రిషాద్ హొసైన్ 43, ఇబ్రహీం జద్రాన్ (సి)తంజిమ్ హసన్ (బి)రిషాద్ హొసైన్ 18, అజ్మతుల్లా (సి)లింటన్ దాస్ (బి)ముస్తాఫిజుర్ 10, గులాబుద్దిన్ (సి)సౌమ్య సర్కార్ (బి)రిషాద్ హొసైన్ 4, నబి (సి)శాంటో (బి)తస్కిన్ అహ్మద్ 1, కరీమ్ జనత్ (నాటౌట్) 7, రషీద్ ఖాన్ (నాటౌట్) 19, అదనం 13. (20ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 115పరుగులు.

వికెట్ల పతనం: 1/59, 2/81, 3/88, 4/89, 5/93

బౌలింగ్: తంజిమ్ హసన్ 4–0–36–0, తస్కిన్ అహ్మద్ 4–1–12–1, షకీబ్ 4–0–19–0, ముస్తాఫిజుర్ 4–0–17–1, రిషాద్ హొసైన్ 4–0–26–3,

బంగ్లాదేశ్ ఇన్నింగ్స్: లింటన్ దాస్ (నాటౌట్) 54, తంజిద్ హసన్ (ఎల్‌బి)ఫారుఖీ 0, నజ్ముల్ (సి)నబి (బి)నవీన్–ఉల్–హక్ 5, షకీబ్ (సి అండ్ బి)నవీన్–ఉల్–హక్ 0, సౌమ్య సర్కార్ (బి)రషీద్ ఖాన్ 10, తౌహిద్ హృదరు (సి)ఇబ్రహీం జద్రాన్ (బి)రషీద్ ఖాన్ 14, మహ్మదుల్లా (సి)మహ్మద్ (బి)రిషాద్ ఖాన్ 6, రిషాద్ హొసైన్ (బి)రషీద్ ఖాన్ 0, తంజిమ్ హసన్ (సి)నబి (బి)గులాబుద్దిన్ 3, తస్కిన్ అహ్మద్ (బి)నవీన్–ఉల్–హక్ 2, ముస్తాఫిజుర్ (ఎల్‌బి)నవీన్–ఉల్–హక్ 0, అదనం 11. (17.5ఓవర్లలో ఆలౌట్) 105పరుగులు.

వికెట్ల పతనం: 1/16, 2/23, 3/23, 4/48, 5/64, 6/80, 7/80, 8/92, 9/105, 10/105

బౌలింగ్: నవీన్–ఉల్–హక్ 3.5–0–26–4, ఫారుఖీ 2–0–15–1, మహమ్మద్ నబి 2–0–15–0, రషీద్ ఖాన్ 4–0–23–4, నూర్ అహ్మద్ 4–0–13–0, గులాబుద్దిన్ 2–0–5–1.

# మంత్రి కోమటిరెడ్డి ఆశీస్సులు 'బీర్ల' కేనా?

- మంత్రి పదవి రేసులో నల్గొండ జిల్లా నుండి ముగ్గురు ఎమ్మెల్యేలు
- విప్లవాల గడ్డ బిసి బిడ్డకు రాజకీయ గురువు కోమటిరెడ్డి ఆశీస్సులతో మంత్రి పదవి?
- మంత్రి పదవి ఇవ్వాలంటూ ఊరూర గోల్కొండ సంఘాల తీర్మానాలు
- శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అభిమానుల పోర్ల దండాలు, పూజలు






టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి


రైతాంగ పోరాటాలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న రోజుల్లో సైతం యాదాద్రి భువనగిరి జిల్లా గొల్ల కురుమలు ప్రముఖ పాత్ర వహించిన విషయం తెలిసిందే. యాదాద్రి భువనగిరి జిల్లా గొల్ల కురుమల బీసీ బిడ్డ బీర్ల ఐలయ్యకు రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీర్వచనాలతో మంత్రి పదవి వరించాలని జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామ ఫ్లెక్సీలు వెలిశాయి. కాంగ్రెస్ అభిమానులు మంగళవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పొర్లుకుంటూ దేవుడికి దండాలు సమర్పించుకున్నారు. అనంతరం గర్భగుడిలో ఘనంగా పూజలు నిర్వహించారు. గొల్ల కురుమ సంఘాలు బీర్ల మంత్రి పదవి ఇవ్వాలంటూ తీర్మానాలు చేశారు. ఇది ఇలావుండగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్తు రాజకీయ ప్రణాళికతో మంత్రివర్గ విస్తరణ చేపట్టనున్నారు. భర్తీ చేయాల్సిన ఆరు క్యాబినెట్ ర్యాంక్ మంత్రి పదవులను ఆయా సామాజిక వర్గాల ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించే విధంగా, అవకాశవాద రాజకీయాలు చేసే వారిపై ఒక కన్నేసి పటిష్టమైన చర్యలు చేపట్టనున్నారు.




అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని తనదైన శైలిలో రాష్ట్ర ప్రభుత్వాన్ని పాలిస్తున్న రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణలో కూడా తనదైన మార్క్ మంత్రివర్గం ఉండబోతుందని రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు. మంత్రి పదవులు పొందబోతున్న ఎమ్మెల్యేలు భవిష్యత్తులో ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి లాయలిస్టుగా ఉంటారన్న నమ్మకం ఉన్నవారికి మాత్రమే మంత్రి పదవులు వరించబోతున్నాయని రాజకీయ విశ్లేషకులు ఊహిస్తున్నారు. అంతేకాక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సీనియర్ మంత్రుల ఉనికి ప్రశ్నార్థకం చేయకుండా, ఒకవైపు వారి సలహాలు తీసుకుంటూనే మరోవైపు సిఎం తనదైన శైలిలో అధిష్టానాన్ని ఒప్పించుకుంటూ మంత్రివర్గం కూర్పు ఉండబోతుందని రాజకీయ సేఫాలజిస్టులు విశ్లేషిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డిలు ఇప్పటికే రాష్ట్ర మంత్రివర్యులుగా కొనసాగుతున్నారన్న విషయం తెలిసిందే. విస్తరించబోయే మంత్రివర్గంలో గొల్ల కురుమల ప్రాధాన్యం క్రమంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అయితే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మాట ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాక గిరిజన సామాజిక వర్గానికి చెందిన వారికి మంత్రివర్గంలో చోటు కల్పిస్తే దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేరు కూడా పరిగణలో తీసుకునే అవకాశాలు ఉన్నట్లు విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీస్సులు ఎవరికి ఉంటాయో వారికి మంత్రి పదవి వరించే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల ప్రకటన ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి రాష్ట్రంలో 37 మంది పార్టీ నాయకులకు నామినేటెడ్ పదవులు ప్రకటించిన మరుసటిరోజే పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ జారీ కావడంతో వారికి నియామక పత్రాలు అందుకోలేక పోయారన్న విషయం తెలిసిందే. నామినేట్ పదవుల్లో సైతం సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన నాయకులను గుర్తించి వారికి నామినేట్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని ఎఐసిసి భావిస్తున్నట్లు తెలిసింది.. మంత్రివర్గ విస్తరణతో పాటు నామినేట్ పెదవులను కూడా ప్రకటించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

## నేడు లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)..



మళ్లీ ఇప్పుడు స్పీకర్ పదవికి ఎన్నిక జరుగుతోంది. అంతకు ముందు స్వాతంత్ర్యానికి పూర్వం 1925 ఆగష్టు 24న అప్పటి సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించారు. తర్వాత కాలంలో అదే పార్లమెంట్‌కు మారింది. ఆ ఎన్నికల్లో టి.రంగాచారియార్ (56)పై స్వరాజ్య పార్టీ అభ్యర్థి విఠల్‌భారు జె.పటేల్ (58) స్పీకర్‌గా కేవలం రెండు ఓట్లతోనే గెలుపొందారు. 1925–46 మధ్య ఆరుసార్లు స్పీకర్ పదవికి ఎన్నికలు జరిగాయి. చివరిగా 1946లో స్పీకర్ పదవికి ఎన్నిక జరిగింది. అప్పుడు కాంగ్రెస్ నేత జీవీ మౌలాంకర్ ఎన్నిక అయ్యారు. ఆ తర్వాత స్వాతంత్ర్యం రావడంతో తాత్కాలిక పార్లమెంట్‌కు కూడా ఆయనే స్పీకర్‌గా కొన్నేండ్లు ఉన్నారు.

### సభలో ప్రాతినిధ్యం లేని ప్రధాన పార్టీలు

18వ లోక్‌సభలో కొన్ని ప్రధాన పార్టీలు ప్రాతినిధ్యం పొందలేక పోయాయి. అందులో తెలంగాణలోని బీఆర్ఎస్, ఒరిస్సాలోని బీజేడీ, తమిళనాడులోని అన్నాడీఎంకే, ఉత్తరప్రదేశ్‌లోని బీఎస్పీ, హర్యానాలోని జేజేపీ, జమ్ముకాశ్మీర్‌లోని పీడీపీ వంటి పార్టీలకు లోక్‌సభ ప్రాతినిధ్యంలో లేదు.

### కూటముల బలాబలాలు

లోక్‌సభ స్పీకర్ ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో సభలోని అధికార, ప్రతిపక్షాల బలాబలాలపై చర్చ జరుగుతోంది. 543 మంది సభ్యుల్లో ప్రస్తుతం 542 మంది ఎంపీలు ఉన్నారు. రాహుల్ గాంధీ గెలుపొందిన రెండో స్థానం కేరళలోని వయనాడ్‌కు రాజీనామా చేశారు. దీంతో ఒక స్థానం ఖాళీగా ఉంది. అయితే 542 మంది ఎంపీల్లో ఎన్డీఏకు లోక్‌సభలో 293 మంది ఎంపీల బలం ఉండగా, ఇండియా బ్లాక్‌కు 233 మంది ఎంపీల బలం ఉంది. ఏ కూటమికీ చెందని సభ్యులు 16 మంది ఉన్నారు. అందులో మహారాష్ట్రలోని సాంగ్లీ నియోజకవర్గం నుంచి ఎన్నికైన ఇండిపెండెంట్ ఎంపీ విశాల్ పాటిల్ కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఆయన మద్దతు కూడా ఇండియా ఫోరంకే ఉంటుంది. బీహార్ నుంచి ఎన్నికైన పప్పు యాదవ్ కూడా ఇండియా ఫోరం అభ్యర్థికి ఓటు వేసే అవకాశం ఉంది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066